# సంపాదకీయం

## ఆరోగ్య ప్రక్రియ మన యోగా !

మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు ,ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంతమైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతరమైన శ్వాసపక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యంఏర్పడుతుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు,శ్వాసపక్రియ , యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందు పరిచబడి ఉంటాయి. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి.దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. శరీరం సౌష్టవంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రోతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసు కున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. ఇంకొందరికి ఇతరులతో మసలుకొనా విధానంలో మార్పులు వచ్చాయి. నేర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుతమేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్ధం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారిరిక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రనసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వచ్ఛతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణాయామం యొక్క మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళుతుంది. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపింతం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి.

## సింగరేణిపై కాంగ్రెస్, బిజెపిల కుట్రలు



ఒడిశాలో రెండు గనులను వేలం లేకుండా నైవేలీ లిగ్నెట్‌కు అప్పగించారు. అలాగే గుజరాత్‌లో రెండు ప్రభుత్వ రంగ సంస్థలకు 2015లో వేలం లేకుండానే నేరుగా నాలుగు గనులు కేటాయించారు. తమిళనాడులో కూడా బొగ్గు గనులను వేలం నుంచి మినహాయించాలని ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు అన్నామలై కేంద్ర మంత్రిని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్లే నష్టాల్లోకి వెళ్లింది. ఛత్తీస్‌గఢ్‌లోని బైలదిల్ల అనే గనిని క్యాప్టివ్ మైన్ కింద కేటాయించాలని వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ అడిగితే కేంద్రం ఇవ్వలేదు. ఆప్షన్‌లో అదానీకి అప్పగించింది. సొంతగని లేకపోవడంతో నష్టాల్లోకి వెళ్లిన విశాఖ ఉక్కును అమ్మాలని చూశారు. ఇప్పుడు సింగరేణి విషయంలో కూడా అదే విధమైన వ్యూహం అలవంబించబోతున్నారు. ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్ర ఇది. 2021 డిసెంబరు 11 నాడు సింగరేణికి కోల్ బ్లాక్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి వైఖరి ఎందుకు మారింది? వేలంలో పాల్గొంటామని ఇప్పుడు చెబుతున్నారు. తెలంగాణలోని బొగ్గు గనులు వేలం వేయకుండా ఇప్పటి వరకు భారాస రక్షణ కవచంలా నిలిచిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణిని ఖతం చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బొగ్గు గనుల యాక్షన్‌ను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. 16ఎంపీల పవర్ ఏంటో ఏపీని చూస్తే తెలుస్తుందని ఉద్ఘాటించారు. రేవంత్ ఎందుకు ఆపడం లేదు. కేసుల భయమా? అని ఎద్దేవా చేశారు. అందుకే 16ఎంపీలు గెలిపించాలని ప్రజలను కోరామన్నారు. సింగరేణి మెడ మీద కేంద్రం కత్తి పెడితే సీఎం రేవంత్ ఆ కత్తికి సాన పడుతున్నారని సెటైర్లు విసిరారు. సింగరేణికి ప్రమాదం వస్తే కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. సింగరేణిని కార్పొరేట్ గద్దలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నిర్ణయాన్ని అడ్డుకుంటామన్నారు. వేలంలో పాల్గొనే వారు ఆలోచించాలని కోరారు. ఈ నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా, గుజరాత్‌లో ప్రభుత్వ సంస్థలకు ఇచ్చి ఇక్కడ సింగరేణికి బొగ్గు బ్లాక్స్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సింగరేణి వేలంలో ఎందుకు పాల్గొనాలని నిలదీశారు.



# నీట్ పేపర్ లీకేజీ బట్టబయలు

పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై పలు హైకోర్టుల్లో జరుగుతున్న విచారణలపై అత్యున్నత న్యాయస్థానం స్టే విధించింది. అన్ని పిటిషన్లను సుప్రీంకు బదిలీ చేయాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ కోరడంతో ధర్మాసనం ఈ ఉత్తర్వులిచ్చింది. ఇదే సమయంలో నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని కేంద్రం, ఎన్‌టీఏకు నోటీసులు జారీ చేసింది. అయితే నీట్ కౌన్సెలింగ్ పక్రియను ఆపేది లేదని న్యాయస్థానం పునరుద్ఘాటించింది.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై నివేదిక ఇవ్వాలని బిహార్ ఆర్థిక నేరాల దర్యాప్తు విభాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఆ రాష్ట్రంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో బుధవారం కేంద్రం ఈ ఆదేశాలిచ్చింది. ప్రశ్న పత్రం లీకేజీతోపాటు మరిన్ని అక్రమాలు జరిగాయనే ఆరోపణలొచ్చాయి.

## వ్యవస్థలను బీజేపీ కబ్జా చేసింది

కానీ ప్రభుత్వం తమ వారని ఆ పదవుల్లో కూర్చోబెడుతోందని అన్నారు. బీజేపీ విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. బీజేపీ



విద్యావ్యవస్థలోకి చొచ్చుకుపోయిందని అందుకే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు రాహుల్ గాంధీ. నోట్ల రద్దు ద్వారా ప్రధాని మోదీ ఆర్థిక వ్యవస్థను ఎలా కుప్పకూల్చారో ఇప్పుడు విద్యావ్యవస్థను అలానే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్న పత్రలా లీకేజీకి ఎవరు బాధ్యత వహిస్తారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఒక్కో పరీక్షకు ఒక్కో నిబంధన పెడుతున్నారని.. ఇది ఏమాత్రం సమంజసం కాదని అన్నారు. లీకేజీపై విద్యార్థులు రోడ్లెక్కారని.. వెంటనే నీట్ పరీక్షను రద్దు చేయాలన్నారు రాహుల్ గాంధీ.

పిలుపునిచ్చారు. దేశంలో విద్యాసంస్థలను స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అసలు భారతదేశంలో స్వతంత్ర విద్యా వ్యవస్థ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్థం చేశారు. వైస్ ఛాన్సలర్లను మెరిట్ ఆధారంగా నియమించాలని

# సింగరేణిని కాపాడుకుంటాం

తమకు మద్దతు తెలిపిన సీపీఐ, మిగతా రాజకీయ పార్టీలను కలుపుకుని మోదీ దగ్గరకు వెళ్తామని వివరించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరానికి సంబంధించి, రాష్ట్ర, దేశ ప్రజలకు తెలియాలని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల అవసరాలు గురించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలంమొదలు పెడుతుందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో వేలం జరగబోతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రాష్ట్రాన్ని పాలించింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులకు విఘాతం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం మాటలు ఉన్నాయి. దాదాపు నలభై రెండు వేల మంది ఉద్యోగస్తులు నేరుగా సింగరేణిలో పని చేస్తున్నారు, 26 వేల మంది ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. ఇన్ని వేల మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థ గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాల్సి ఉంది. 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న 70 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి 2026 కి పూర్తిగా పడిపోతుంది. బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని 2031, 32 వరకు నిలబెట్టుకోవాలన్న సింగరేణి కొత్త బొగ్గు గనులను సంపాదించుకోవాలి. లేదా సింగరేణి అనేది చరిత్రలా నిలిచిపోతుంది. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి, నేరుగా జీ 2 జీ చేయాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ 1957 చట్టం ప్రకారం సవరణ తీసుకుని వచ్చి దేశంలో ఉన్న బొగ్గు గనులు అన్నింటినీ ఆక్షన్ ద్వారా నిర్వహించే విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇకపోతే తెలంగాణ ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ మాట్లాడటం సరికాదని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ ఇప్పుడు మేము పదేళ్లు సింగరేణిని కాపాడమని మాట్లాడుతున్నారు. 2021 అక్టోబర్ 29వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 5 న గత సీఎం కేసీఆర్ ఒక కోర్ కమిటీ నిర్వహించారు.



కేసీఆర్ గోదావరి ప్రాంతాల గనులు తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేశారు. రెండు కంపెనీలు బీఆర్ఎస్ పార్టీకి దగ్గరి వాళ్లవి కాబట్టి సింగరేణికి కాకుండా వాళ్లకు ఇచ్చేశారు. ఒరిస్సాలో బల్క్ ఈ బ్లాక్ అని ఉంది. దాని ఒక్కదానికి బిడ్ వేయాలని ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా తెలంగాణ మీద ప్రేమ ఉన్నట్లు బీజేపీ మంత్రులు మాట్లాడుతున్నారు. తెలంగాణలో తలమానికంగా ఉన్న ఈ శాఖ మీ దగ్గరకు వచ్చింది. సింగరేణి తరఫున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలుస్తాం.రాష్ట్రంలో నిజంగా సమయం తీసుకుని ప్రధానిని, కిషన్ రెడ్డిని అందరం కలిసి కలుద్దాం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 0.5 పర్సంట్ చూపించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం. ఆ రెండు బ్లాక్‌లు కూడ మేము అడుగుతాం ఆ రెండు సంస్థల సమయం కూడా మించి పోయింది కాబట్టి వాటిని ఇతర కంపెనీలకు ఆక్షన్ పెట్టకుండా అడుగుతాం. ఎవరో వ్యక్తి అంటున్నాడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్ కానీ ఇంకా ఎవరైనా మాట్లాడటానికి, చర్చకు కాగితాలతో రావాలని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

## యూజీసీ నెట్ జూన్-2024 పరీక్షరద్దు

ఆధ్వర్యంలో పని చేసే భారతీయ సైబర్ నేర విచారణ సమన్వయ కేంద్రానికి (ఐసీసీసీ) చెందిన జాతీయ సైబర్ నేర హెచ్చరికల విశ్లేషణ విభాగం బుధవారం యూజీసీకి నివేదిక ఇచ్చింది. అందులోని వివరాల ప్రకారం.. పరీక్షల్లో అవకతవకలు జరిగాయనడానికి ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని యూజీసీ నిర్ధారించింది. దీంతో పారదర్శకత, విశ్వసనీయత కోసం ఈ పరీక్షను రద్దు చేస్తున్నామని కేంద్ర విద్యాశాఖ బుధవారం ప్రకటించింది. త్వరలో మళ్లీ పరీక్ష నిర్వహిస్తామని వెల్లడించింది. తేదీని తరువాత ప్రకటిస్తామని తెలిపింది. అదే సమయంలో అవకతవకలపై దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తున్నామని వెల్లడించింది. యూజీసీ నెట్ పరీక్షకు దాదాపు 11 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు అర్హత సాధించడానికి, పీహెచ్‌డీల్లో ప్రవేశాలకు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు అర్హత సాధించడానికి ఈ పరీక్షను కేంద్రం నిర్వహిస్తోంది. ఇప్పటికే ఎన్‌టీఏ నిర్వహించిన నీట్ పరీక్షపై తీవ్ర వివాదాలు ముసురుకున్న నేపథ్యంలో నెట్ పరీక్షలోనూ అవకతకవలు జరగడం, పరీక్ష రద్దు కావడం సంచలనం సృష్టించింది.

## నీట్ అవకతవకలపై ఉన్నస్థాయి కమిటీ

మాత్రమే పరిమితమని, ఉత్తీర్ణత సాధించిన లక్షలాది మందిపై ప్రభావం ఉండదన్నారు. నీట్ వ్యవహారంపై ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షలో అవకతవకలపై బిహార్ ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు. అవసరమైతే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఔ÷ం) అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. పారదర్శకంగా పరీక్షల నిర్వహణెళి తమ తొలి ప్రాధాన్యమని.. విద్యార్థుల ప్రయోజనాల విషయంలో రాజీ పడేది లేదన్నారు. తప్పు చేసిన ఎవరినీ ఉపేక్షించబోమని చెప్పారు. విద్యార్థుల విషయంలో రాజకీయాలు చేయవద్దని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## 6 రాష్ట్రాల్లో ఈవీఎంలపై ఫిర్యాదులు

హర్యానాలోని కర్నాల్, ఫరీదాబాద్ స్థానాల్లో ఓటింగ్ సందర్భంగా ఈవీఎంలు చెడిపోయాయని ఫిర్యాదులు అందాయి. కాగా తమిళనాడులోని వెల్లూరు, విరుదునగర్ స్థానాల్లో కూడా ఓటింగ్ సందర్భంగా ఫిర్యాదులు వచ్చాయి. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఒక్కో సీటులో ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. మొత్తం 8 స్థానాల్లో బీజేపీ 3, కాంగ్రెస్ 2 స్థానాల్లో విజయం సాధించాయి. మిగిలిన 3 స్థానాల్లో ఇతర పార్టీల అభ్యర్థులు విజయం సాధించారు.హర్యానాలోని కర్నాల్ నుంచి గెలిచి మాజీ సీఎం, బీజేపీ నేత మనోహర్ లాల్ ఖట్టర్ పార్లమెంట్ చేరుకున్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్ర ఇంధన శాఖ మంత్రిగా పనిచేశారు. కాగా, ఫరీదాబాద్ నుంచి జరిగిన ఎన్నికల్లో కేంద్ర సహాయ మంత్రి కృష్ణపాల్ గుర్జార్ విజయం సాధించారు. కర్నాల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దివ్యాంశు బుద్ధిరాజా ఈవీఎంలపై దర్యాప్తు చేయాలని కోరుతూ ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. కాగా ఫరీదాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మహేంద్ర ప్రతాప్ ఫిర్యాదు చేశారు. తమిళనాడులోని వెల్లూరు, విరుదునగర్ స్థానాల్లోని ఈవీఎంలను తనిఖీ చేయనున్నారు. వెల్లూరు నుంచి డీఎంకే అభ్యర్థి కతీర్ ఆనంద్ విజయం సాధించారు. ఈవీఎంలపై విచారణ జరిపించాలని బీజేపీ అభ్యర్థి ఏసీ షణ్ముగం డిమాండ్ చేశారు. విరుదునగర్ స్థానం నుంచి డీఎండీకే అభ్యర్థి విజయ్ ప్రభాకరన్ వీపై కాంగ్రెస్ అభ్యర్థి మాణికం ఠాగూర్ బీ విజయం సాధించారు. ఇక్కడి 14 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను పరీక్షించనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఈవీఎంలు చెడిపోయాయని ఫిర్యాదు చేస్తూ 8 దరఖాస్తులు వచ్చాయని ఎన్నికల సంఘం తెలిపింది. వీటిలో ఈవీఎం మెమరీ, మైక్రో కంట్రోలర్‌ను తనిఖీ చేయాలని ఆయా పార్టీలకు చెందిన నాయకులు డిమాండ్ చేశారు. ఈ 8 స్థానాల్లోని 92 పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంలను కమిషన్ తనిఖీ చేయనుంది.

## ఢిల్లీ మద్యం కేసులో ఊరట

ఈ కేసులో మార్చి 21న ఈడీ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. బెయిల్ పిటిషన్‌కు సంబంధించి గురువారం ఉదయం (జూన్ 20న) తీర్పు రిజర్వ్ చేసిన రౌస్ అవెన్యూ కోర్టు వెకేషన్ జడ్జి నియాయ్ బిందు.. అదే సాయంత్రం బెయిల్ ఆదేశాలు జారీ చేశారు. అయితే, బెయిల్ బాండుపై సంతకం చేసేందుకు వీలుగా 48 గంటలపాటు స్టే విధించాలని న్యాయస్థానాన్ని ఈడీ కోరింది. తద్వారా ఈ తీర్పును పై కోర్టులో సవాలు చేసేందుకు వీలు కలుగుతుందని విన్నవించింది. అయినప్పటికీ ఈడీ వాదనను తోసిపుచ్చిన కోర్టు.. అందుకు నిరాకరించింది. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయడంపై ఆప్ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆప్ నేత, ఢిల్లీ మంత్రి అతిశీ సత్యమే గెలిచిందన్నారు. సత్యానికి కొన్నిసార్లు ఇబ్బందులు రావొచ్చేమో గానీ.. ఓటమి మాత్రం ఉండదన్నారు.

## తెలంగాణలో మరోసారి ఈడీ సోదాలు కలకలం



నిర్వహించారు. గురువారం తెల్లవారు జామున ఈడీ అధికారులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో సోదాలు చేపట్టారు. ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ఇంట్లో కూడా ఏక కాలంలో తనిఖీలు చేపట్టారు. ఈడీ సోదాల విషయం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. గూడెం మహిపాల్ రెడ్డి సోదరులు ఇద్దరు మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఓ కేసులో మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధు అరెస్ట్ కాగా ప్రస్తుతం ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. హైదరాబాద్‌లోని నిజాంపేటలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అల్లుడి ఇంట్లో కూడా అధికారులు సోదాలు చేస్తున్నారు. గతంలో లక్డారం గనుల వ్యవహారంలో వీరిపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు ఆధారంగానే ఈడీ సోదాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సోదాల సమయంలో గూడెం మహిపాల్ రెడ్డి సోదరుల ఇళ్ల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటుచేశారు. మరోవైపు మహిపాల్ రెడ్డి ఇంటికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు కేంద్రబలగాలతో భద్రత ఏర్పాటుచేశారు. ఇదిలా ఉండగా మహిపాల్ రెడ్డి అల్లుడు తాజాగా రూ.3కోట్ల ఖరీదైన విలాసవంతమైన కారు కొన్నట్లు సమాచారం.

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్యం మరియు మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగము
ఇ-మెయిల్: eephhyd@yahoo.com ఫోన్: 040-23307466
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ & కొటేషన్ నోటీస్
NIT No: 777/DB/D2/Maintenance/DoorClosure(2nd call)& Q Notice for MRDCL RERA/2023-24 Date: 20.06.2024
రూ.4.25 లక్షల అంచనా వ్యయంతో (01) కోసం కింద సంతకం చేసిన వారిచే టెండర్లు ఆహ్వానించబడ్డాయి. టెండర్ డాక్యుమెంట్‌లు 20.06.2024 నుండి 28.06.2024 తేదీల మధ్య ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.inలో అందుబాటులో ఉంటాయి. కొటేషన్ నోటీసు(1) నం. కోసం సీల్డ్ కొటేషన్‌లు ఆహ్వానించబడ్డాయి. కొటేషన సమర్పణకు చివరి తేదీ 28.06.2024. ఇంకా ఏవైనా వివరణలు కావాలంటే, దయచేసి కార్యాలయ పనివేళల్లో రంగారెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH) కార్యాలయాన్ని సంప్రదించండి.
DIPR R.O. No. : 91-DP/CL/ADVT/1/2024-25, Date: 14-06-2024
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిహెచ్ డివిజన్, రంగారెడ్డి

# తమిళనాడులో కాటేసిన కల్తీ మద్యం

## 25 మంది మృతి.. పలువురికి తీవ్ర అస్వస్థత మృతుల సంఖ్య మారిత పెరిగే అవకాశం

కల్లకురిచ్చి,జూన్20: తమిళనాడులో దారుణం చోటుచేసుకుంది. కల్లకురిచ్చి జిల్లాలో కల్తీ మద్యం తాగి 32 మంది మృతి చెందారు. మరో 60 మంది వరకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే అందులో మరికొందరి పరిస్థితి ఇంకా విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సీఎం స్టాలిన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. అంతేకాదు దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం రాత్రి కల్లకురిచి పట్టణంలో ఓ షాపు వద్ద మద్యం పాకెట్లు కొనుగోలు చేశారు కొందరు వ్యక్తులు. దాన్ని తాగిన తర్వాత వాళ్లు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ముఖ్యంగా తలనొప్పి, వాంతలు, కడుపు నొప్పి, కళ్ల మంటలు వంటి లక్షణాలు మొదలయ్యాయి. వెంటనే వారిని కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. ట్రీట్‌మెంట్ తీసుకుంటూ పలువురు మృతి చెందారు. ఈ విషయం తెలియగానే జిల్లా కలెక్టర్ అలర్టయ్యారు. సీరియస్‌గా ఉన్నవారిని పుదుచ్చేరిలోని జిప్‌మర్ మెడికల్ కాలేజీకి తరలించారు. బాధితుల రక్త నమూనాల ను సేకరించిన అధికారులు.. విల్లుపురం, జిప్‌మర్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లకు పంపించారు. అయితే మద్యంలో మిథనాల్ అనే విష పదార్థం కలిసినట్టు తేలింది. ఈ వ్యవహారంపై స్టాలిన్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ కేసును సీఐడీకి అప్పగించింది. కల్లకురిచ్చి జిల్లా కలెక్టర్, ఎస్పీలను శ్రవణ్‌కుమార్, సమైసింగ్ మీనాను అక్కడి నుంచి బదిలీ చేసింది. అయితే స్థానంలో కలెక్టర్‌గా ఎంఎస్ ప్రసాద్‌ను నియమించింది. జిల్లా ప్రొహిబిషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్‌కు చెందిన డీఎస్పీ తమిళ సెల్వన్ ఆధ్వర్యంలోని టీమ్‌ను సస్పెండ్ చేసింది స్టాలిన్ సర్కార్. ఈ ఘటన విషయం తెలియగానే మంత్రులు, ఈవీ వేలు, సుబ్రమణ్యం కల్లకురిచ్చి ఆసుపత్రిని సందర్శించారు. బాధితులతో మాట్లాడారు. అటు వైద్య అధికారులతో మాట్లాడిన మంత్రులు, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ ఘటనపై తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. కల్తీ మద్యం సేవించి ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించినట్టు ఎక్స్ వేదికగా వెల్లడించారు. మరోవైపు సీఎం స్టాలిన్ ఇవాళ కల్లకురిచ్చి ప్రాంతాన్ని సందర్శించే అవకాశముంది.

## త్వరలోనే ఉద్యోగాల నోటిఫికేషన్

ధర్నా చేస్తున్నారన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో లీగల్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నిపుణులతో చర్చిస్తున్నామని అన్నారు. జీవో 46 బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగరేణి కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వంకి సంబంధించిందని ఆయన అన్నారు. సింగరేణికే గనులు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నట్లు స్టేట్మెంట్ ఇచ్చారు కిషన్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలకే బొగ్గు గనుల కేటాయింపు జరగాలన్నారు. కేంద్ర నిర్ణయం సరికాదు.. రాష్ట్రంలో ఉన్న గనులు%ౌ% ప్రభుత్వ సంస్థలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందని, సీఎం త్వరలో ప్రధాని ని కలుస్తారని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర సమస్యలు..సహకారం.. సింగరేణి అంశాలు ప్రధాని దృష్టికి తీసుకెళ్తారని, వేలంలో పాల్గొనాలో వద్దో నిర్ణయం తీసుకుంటుందని ఆయన తెలిపారు. మా ఆలోచన సింగరేణి సంస్థ కి చెప్పామని శ్రీధర్ బాబు అన్నారు. శాంతి భద్రతల విషయం లో కఠినంగా ఉంటామని, ఉక్కుపాదం తో అణచివేస్తామని ఆయన తెలిపారు. ఏపీ ప్రభుత్వం నుండి నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదని, బీఆర్ఎస్ ఆలోచన చూస్తుంటే జాలి వేస్తుందని ఆయన అన్నారు. టీడీపీ నుండి నేర్చుకోవాలని అనుకుంటున్నారు వాళ్ళు అని ఆయన వ్యాఖ్యానించారు. స్పీడ్ గా నిర్ణయాలి తీసుకుంటే కాళేశ్వరం లెక్క ఐతదని, మేడిగడ్డ విషయంలో %చీణూాా% నివేదిక మేరకే పనులు అని ఆయన తెలిపారు. రిపేర్లు చేసినా..కూలిపోదు అనే గ్యారంటీ లేదు అని నిపుణుల కమిటీ చెప్పిందన్నారు. ఇసుక సిల్ట్.. నిపుణుల సూచన మేరకే తీస్తుందని, ధర్నా చేస్తున్న విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ అని, మీ ఆలోచన మేరకు ఉద్యోగాల భర్తీ అని ఆయన వ్యాఖ్యానించారు.

మెమోలు పడిపోయినవి
నా పేరు బారె ప్రవీన్‌కుమార్ S/o రాములు, గ్రా. బోథ్, మం. బోథ్. నా యొక్క మెమోలు బోథ్ మండలం లోని బోథ్‌లో జెరాక్స్ సెంటర్ నుండి ఇంటికి వెళుతుండగా మార్గంలో పడిపోయినవి. ఎవరికైనా దొరికినచో ఇవ్వగలరని మనవి. వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
ఫోన్ నెంబర్ 9491345729

CHANGE OF NAME
I, BARE KALAWATI W/O MADASTU VENKATI (Old name) born on 18-01-1972 at Sangvi hereby changing my name and henceforth in future I would be known as BARE KALAVATHI W/O MADASTU VENKATI (New Name) R/o H.No. 3-1-2-2-1, Tatiguda, Adilabad-504308, Telangana.
DECLARANT.
BARE KALAVATHI
W/O MADASTU VENKATI
Place: Adilabad
Date: 20-06-2024

## మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం

బెల్లంపల్లి,జూన్ 21(ప్రజా జ్యోతి)
బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కి బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎం సి పి ఐ యు పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 34వార్డుల్లో ప్రజలు సరైన రోడ్లు,మంచినీరు,కాలువలు, వీధి దీపాలు,మెయిన్ డ్రైనేజీలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని,మెయిన్ డ్రైనేజీలు(ఒర్రె)లు నిండిపోయి నీరు ఒకే చోట నిలుస్తుందని,చెత్త బండ్లు సరిగ్గా రాకపోవడంతో రోడ్లపైనే చెత్త పడేస్తున్నారని, భగీరథ పంపులు రావడంలేదని,వీధి దీపాలు వెలగడం లేదని,మెయిన్ రోడ్లపై నీరు నిలిచి బాటసారులు,వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని,వర్షాకాల దృష్ట్యా ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని,పైన పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని,లేనియెడల ఎంసీపీఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## బెల్లంపల్లిలో మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

బెల్లంపల్లి 21(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లా నూతన కలెక్టర్ గా పదవి భాధ్యతలు చేపట్టిన దీపక్ కుమార్ బెల్లంపల్లి పట్టణంలో గురువారం పర్యటించారు. మొదట



బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ అధికారులతో చర్చించారు. ఆ తరువాత పట్టణంలోని కాంటా చౌరస్తాలోని మార్కెట్ కాంప్లెక్స్ భవనాన్ని ఛైర్ పర్సన్ జక్కుల శ్వేతతో కలిసి పరిశీలించారు. వ్యాపారస్తుల సౌకర్యార్థం త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ శ్వేత శ్రీధర్ ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డి ఎం హెచ్ ఓ

బెల్లంపల్లి 21(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గం లో తాండూర్ మండల కేంద్రంలోని కస్తూబా పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో




డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రవి కుమార్ నులి పురుగుల నివారణకు మాత్రలు వేసే కార్యక్రమంలో పాల్గొని, ఆల్బెండోజల్ మాత్రల పంపిణీ చేసారు..వీరి వెంట డి పి ఎం ఓ రమేష్ , పాఠశాల ఇంచార్జి ప్రత్యేక అధికారి సుమన చైతన్య , హెచ్ ఏ శ్రీనివాస్ , ఏ ఎన్ ఎం శోభ , పాటశాల సిబ్బంది, విద్యార్థినులు ఆశా కార్యకర్త భారతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఖజానా ఖాళీ చేశారు: ఎమ్మెల్యే వివేక్

మందమర్రి జూన్ 21(ప్రజాజ్యోతి): మందమర్రి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వేదికగా గురువారం కల్యాణ లక్ష్మీ, షాధి ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య




అతిథిలుగా చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా జెడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మందమర్రి మండలంలో 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదిముభారక్ చెక్కులను అందజేయడం జరిగిందని అన్నారు. చిర్రకుంటా గ్రామానికి చెందిన సరోజన హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సరోజనకు రెండు లక్షల యాభై వేల రూపాయలు ఎల్.ఓ.సి తక్షణమే అందజేసినట్లు ప్రజల కోసం స్పందించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వివేక్ వెంకటస్వామి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వివిధ శాఖల నిధులను కమీషన్ల కోసం ఇష్టానుసారంగా ఖర్చు చేయడంతో తెలంగాణ రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయ్యిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన అందిస్తూ నిధులను సమకూర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమిష్టిగా కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థలో కొత్త గనులను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారు హామీ ఇచ్చారు. సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 108 సూర్య నమస్కారాలు 365 రోజులు

## వండర్ బుక్ ఆఫ్ రికార్డులో వెంకటేశ్వర్లు

రామకృష్ణాపూర్, జూన్ 20, (ప్రజా జ్యోతి):
రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన ఎం.వెంకటేశ్వర్లు డిసెంబర్ 2021 సంవత్సరంలో 108 సూర్య నమస్కారాలు 365 రోజులు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో ప్రతి రోజూ ఉదయం లేక సాయంత్రం సమయంలో క్రమం తప్పకుండా 108 సూర్య నమస్కారాలు చేస్తూ తన మిత్రులకు సైతం అవగాహన కల్పిస్తున్నారు. వెంకటేష్ చేపడుతున్న 108 నమస్కారాలు నేటికీ 2 సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా యోగ గురువు ముషిని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యోగాతో లభించే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య ప్రయోజనాలను ప్రోత్సహించడానికి జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నరని అన్నారు. ఇందులో భాగంగా మానవులకు సూర్య నమస్కారం అనేక అనారోగ్య సమస్యలను దూరం చేస్తుందన్నారు. ఇప్పుడున్న బీజీ లైఫ్ కారణంగా చాలా మంది అనేక అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, ముఖ్యంగా బీపీ, షుగర్, థైరాయిడ్, బరువు పెరగడం వంటివాటితో ఆందోళన చెందుతున్నారని అన్నారు. దీని తోడు మూడు పదుల వయసు దాటిందంటే శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని వివిధ రకరకాల నొప్పులు





వెంటాడుతున్నాయని అన్నారు.అందువలన క్రమం తప్పకుండా ప్రతి రోజూ సూర్య నమస్కారాలు చేయడం వల్ల కండరాలు ఆరోగ్యంగా ఉంటాయని శరీరానికి ఫ్లెక్సిబిలిటీ కూడా బాగా పెరుగుతుందని సూచించారు. ఉద్యోగరీత్యా పని ఒత్తిడి కారణంగా ఏర్పడిన స్ట్రెస్ ని కూడా సూర్య నమస్కారాలు సులభంగా తగ్గిస్తాయన్నారు. ప్రతి రోజూ సూర్య నమస్కారాలు 12 సెట్స్ చేయడం వల్ల శరీరంలో బరువు అనేది క్రమంగా తగ్గుతుందని శరీరంలో రక్త ప్రసరణ కూడా సక్రమంగా జరగడంతో పాటు గుండెకు సంబంధించిన పలు సమస్యలు కూడా దూరం అవుతాయన్నారు. అయితే ఇవన్నీ ఒకేసారి కాకుండా మెల్లి మెల్లిగా చేస్తూ ఉండాలని తెలిపారు.
గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా..
2023 జూన్ 02 న తెలంగాణరాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా యోగా గురువు వెంకటేశ్వర్లకు రాజ్ భవన్ కార్యాలయంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా ఆయనను ఘనంగా సన్మానించారు

వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు...
108 రకాల సూర్య నమస్కారాలు 365 రోజులు విరాటంకంగా చేస్తున్న ముషిని వెంకటేశ్వర్లకు వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు లభించింది. 21 జూన్ 2023 న అంతర్జాతీయ యోగా దినోత్సవన్ని పురస్కరించుకొని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహకురాలు డాక్టర్ రంగా జ్యోతి, మంచిర్యాల అప్పటి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు చే సర్టిఫికెట్ అందజేయ్యడం జరిగింది.

హోంగార్డ్ ఆర్ఐ అభినందన..
వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు లభించినందుకు గాను పట్టణానికి చెందిన హోంగార్డ్ ముషిని వెంకటేశ్వర్లును రామగుండం కమిషనరేట్ లో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ ఆర్ఐ మల్లేశం అభినందించారు.

## నిర్మల్ లో కుక్కల బీభత్సం.. చిన్నారిపై దాడి తీవ్ర గాయాలు

నిర్మల్ జూన్ 20 ( ప్రజా జ్యోతి )
నిర్మల్ జిల్లా కేంద్రంలో కుక్కలు బీభత్సం సృష్టించాయి. రెండున్నర సంవత్సరాలు కలిగిన చిన్నారిపై దాడి చేసి తీవ్రంగా




గాయపరిచాయి. సంఘటన వివరాలకు వెళ్తే నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాజులపేట ప్రాంతంలో నివాసం ఉండే ప్రయాణికుల ఆటో డ్రైవర్ శేఖ్ అజ్గర్ కుమారుడు శేఖ్ రోహాన్ (2.5) సంవత్సరాలు బుధవారం సాయంత్రం ఇంటివద్దె ఆడుకుంటుండగా కుక్కల గుంపు ఒకేసారి చిన్నారిపై పడి దాడి చేయడం మొదలెట్టాయి. ఆ బాలుని కేకలు విన్న పరిసరాలలోని వారు కుక్కలను తరిమేందుకు ప్రయత్నం చేసిన కుక్కలు తిరిగి వారిపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తాడంతో వారు భయాందోళనలకు గురయ్యారు దీంతో రాళ్లు కర్రలతో చిన్నారిపై దాడి చేసిన కుక్కలను కొట్టి అక్కడినుంచి తరిమారు. చిన్నారిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయని సమాచారం వారి నోట..వీరి నోట..పట్టణ వ్యాప్తంగా తెలవడంతో కుక్కల దాడిలో తీవ్ర గాయాలపాలై కొట్టుమిట్టాడుతున్న ఆ చిన్నారిని చూసేందుకు నిర్మల్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి వందలాదిగా మంది చేరుకున్నారు. నిర్మల్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ప్రధమ చికిత్సలు అందించి, మెరుగైన వైద్యాన్ని పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో స్థానిక కౌన్సిలర్ ఇమ్రాన్ ఉల్లా పర్యవేక్షణలో కుటుంబ సభ్యులు చేయించారు. చిన్నారి ఆరోగ్యం ప్రమాదం జరిగిన సమయంలో విషమంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు కన్నీళ్ల పర్యంతమవుతూ తెలిపారు. నిర్మల్ లో పెరిగిపోతున్న కుక్కలను గుర్తించి వెంటనే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులదేనని స్థానికులు పేర్కొంటున్నారు.

## నిబంధన లు లేని స్కూళ్లను రద్దు చేయాలి

### ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కమిటీ డిమాండ్.

నిర్మల్ జూన్ 20 ( ప్రజా జ్యోతి )
జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని ప్రైవేట్ స్కూలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్నాయి డీఈవో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం జరుగుతా ఉంది నిబంధనాలకు విరుద్ధంగా ప్రైవేట్ స్కూళ్లను అనుమతించడం పట్ల జిల్లా అధికారి అయిన డీఈఓ ను డిస్మిస్ చేయాలని అనుభవం లేని టీచర్లను స్టడీ లేని టీచర్లను అదేవిధంగా విద్యార్థులకు సరియైన సౌకర్యాలు లేకుండా విద్యార్థులు విద్య పట్ల వెనుకబడి పోతున్నారని దీనికి కారణము జిల్లా అధికారులేనని లంచాలు తీసుకుని డీఈవో అనుమతి ఇవ్వడం పట్ల ఎం సి పి ఐ యు నిర్మల్ జిల్లా కమిటీ అగ్రహం వ్యక్తముచేస్తుంది .ఈ సమస్యలపై మా జిల్లా కమిటీ ఏ చర్చకైన్నా సిద్ధంగా ఉన్నామని జిల్లా అధికారులు చర్చకు రావాలని కలెక్టర్ జిల్లా ఎమ్మెల్యేలు విద్యపై దృష్టి సారించి సౌకర్యాలు నిబంధనలు లేని ప్రైవేటు స్కూళ్లను రద్దు చేయాలని దీనిపై ప్రత్యేకమైన టీమును ఏర్పాటు చేసి ప్రతి స్కూళ్లను సందర్శించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం

అదేవిధంగా ప్రభుత్వ స్కూల్ లపై నిఘ ఉంచాలని ప్రభుత్వ టీచర్లు విద్య పట్ల నిర్లక్ష్యం చేయడము జరుగుతుందని ఒకరోజు స్కూలుకువచ్చి మరో రోజ్ను రాకపోవడం విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం చెప్పకపోవడం వలన పేద మధ్యతరగతి వాళ్లు ప్రైవేటీ స్కూళ్లకు పంపి అప్పుల పాలవుతున్నారని ప్రభుత్వ టీచర్లకు లక్షలకు లక్షలు జీతాలు ఎందుకని ప్రశ్నించడం జరుగుతుంది ప్రతి గ్రామంలో ప్రభుత్వ టీచర్లను ప్రశ్నించి నాణ్యమైన విద్య బోధన అందించుటకు అందరూ ప్రశ్నించి ముందుకు తీసుకువెళ్లాలని అనుభవం లేని టీచర్లను సస్పెండ్ చేయాలని దీనిపై జిల్లా అధికారులు ఒక టీంను ఏర్పాటు చేసి నిఘు ఉంచాలని విద్యార్థుల జీవితాలతో చెలగటమాడు తూ టీచర్లపై కేసులు నమోదు చేసి జైలుకే పంపించాలని ఇదంతా జిల్లా అధికారుల నిర్లక్ష్యమే జరుగుతుందనడానికి కారణాలేనని దీనిపై పార్టీలు ప్రజా సంఘాలు మానవ హక్కుల సంఘాలు విద్యార్థి సంఘాలు యువకులు ప్రజలందరూ గ్రామాల పెద్దలు ప్రత్యేకమైన నిఘ వహించాలని దీనిపై అధికారుల దృష్టి పగడ్బందీగా ఉండాలని విద్యాశాఖకు సంబంధించిన ఎంఈఓ లు డిఇఓ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటము ఏమిటని డబ్బుల కోసము ఆశించినఅధికారుల వల్లే విద్యార్థుల జీవితాలు నాశనం పట్టిస్తున్నారని వీరిని పై అధికారులు ఎమ్మెల్యేలు తగిన చర్యలు చేపట్టి డిస్మిస్ చేయాలని లేనియెడల ప్రజా ప్రతినిధులు కలెక్టర్ బాధ్యులు అవుతారని ఈ వ్యవహారాలపై జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎం సిపిఐయు పార్టీ జిల్లా కమిటీ హెచ్చరించడం జరిగింది .

అఖిల భారత మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పి స్వరూప, భుఖ్య సురేందర్ , జిల్లా విద్యార్థి సంఘం నాయకులు గణేష్, సంగీత తదితరులు ప్రకటన లో పేర్కొన్నారు.

## అనాద పిల్లల సంరక్షణ కు శిశు గృహ : జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 20, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆనాద పిల్లల సంరక్షణ కు శిశు గృహ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ శిశు





గృహ లో ఉన్న పిల్లల కు అన్ని రకాల సౌకర్యాలు, వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గురువా రం జిల్లాలోని శిశు గృహ, డోవ్- ఇర్కా మత్తు, మాదక ద్రవ్యాల నిర్మూలన చికిత్స, పునరావాస కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా తనిఖీ చేశారు. బాలసదనం భవన్ లో శిశు గృహ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని బాలల పరిరక్షణ వి భాగం ఆధ్వర్యంలో కొనసాగు తున్నదని తెలిపారు. ఈ సంద ర్భంగా జిల్లా పాలనాధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల సంరక్షణ, గ్రోత్, రిజిస్టర్ లను వంటగది, స్టోరేజ్ సరుకులను, రోజు వారి మెనూను పరిశీలిం చారు. శిశు గృహలో 9 మంది చిన్నారులు ఉన్నారని, శిశు గృహం లోని చిన్నారులకు నిర్దే శించిన సమయంలో వ్యాక్సినే షన్, టీకాలు, వారి సంరక్షణ, ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని నాణ్య త లో రాజీపడకుండా అందిం చాలని, చిన్నారులకు అవసర మైన వైద్య పరీక్షలు చిన్నారుల వద్దకే వచ్చి వైద్యం అందించా లని అన్నారు. అనాథలైన శిశు వులు, తల్లిదండ్రులు వదిలేసిన చిన్నారులను అక్కున చేర్చుకు ని, వారి ఆలనా పాలనా చూ సేందుకే శిశు గృహ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిల్ల లు లేనివారికి ఇక్కడి నుండి ద త్తత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పిల్లల సంరక్షణ కో సం మేనేజర్, సోషల్ వర్కర్, డాక్టర్, నర్సు, ఆయాలు, వాచ్ మెన్ లను నియమించడం జరి గిందనీ, అవసరమైన సిబ్బంది ని నియమించడం జరుగు తుం దని, పెండింగ్ సివిల్ వర్క్స్ పూర్తి చేయాలని, చిన్నారులకు అవసరమైన ఆటవస్తువులు అందుబాటులో ఉంచాలని అ న్నారు. చిన్నారులకు సంబం దించి సదరం సర్టిఫికెట్ తీసుకో వాలని, రికార్డులు ఎప్పటిక ప్పుడు రెడీ గా ఉంచాలని, వా రానికి రెండు రోజులు ఫీజియో థెరపీ, డాక్టర్ శిశు గృహనుసం దర్శించాలని, చిన్నారుల ఆరో గ్యం పై ప్రత్యేక దృష్టి సారించా లని పేర్కొన్నారు.అనంతరం డవ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మద్యపాన, మా దకద్రవ్య వ్యసన విముక్తి చికి త్స , పునరావాస కేంద్రాన్ని ఆక స్మికంగా తనిఖీ చేసి, ప్రతీగది , రిజిస్టర్లు, రాత్రి డ్యూటీ వివరా లు రెఫరల్ చేసిన పేషంట్ వివ రాలు, హోమ్ విసిట్ రిజిష్టర్, ఫాలో ఆఫ్ కేర్ షీట్, రిమ్స్ ఆ సుపత్రికి ఎంతమందిని పంపిం చారు, ఈ రోజు మెడిసిన్ ఎంత మందికి ఇచ్చారు, యోగా టీచ ర్ రోజూ వస్తున్నారా, సిబ్బంది విధులు సరిగా నిర్వహిస్తున్నా రా, తదితర వివరాలను అడగ గా సమాధానం, రిజిష్టర్ లు సరిగా లేకపోవడం , బెడ్స్, పరి సరాలు పరి శుభ్రంగా లేకపోవ డం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పున రావాస కేంద్రం లో చికిత్స నిమి త్తం చేరిన వారితో మాట్లాడు తూ ఇక్కడ అందిస్తున్న సౌక ర్యాలు ఎలా ఉ న్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి డబ్లు ఓ సబితా, ఏసిడిపిఓ మిల్కా, డి సిపిఓ రాజేంద్ర ప్రసాద్, స్వామి, రమేశ్, సోషల్ వర్కర్ విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అరెస్ట్..

మందమర్రి జూన్ 21(ప్రజాజ్యోతి): గంజాయి మొక్కలను సాగు చేసిన వ్యక్తి



అరెస్ట్. మందమర్రి పట్టణంలోని కేకే5 ఫిల్టర్ బెడ్ ఏరియాలో నివాసం ఉంటున్న లింగయ్య తన ఇంటి ఆవరణలో 13 గంజాయి మొక్కలు సాగు చేయడాన్ని గుర్తించిన పోలీసులు పంచనామా నిర్వహించి వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ ప్రకటన ద్వారా తెలిపారు.

## మత్స్యశాఖ చైర్మన్ నియామకంపై ప్రభుత్వం పునరాలోచించాలి

**- సాధనబోయిన కృష్ణ, తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు**



ప్రజాజ్యోతి జూన్ 20(చెన్నూరు)
ఇటీవలే నియమించిన రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ నియామకంపై ప్రభుత్వం మరోసారి పునరాలోచించాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు సాధనబోయిన కృష్ణ గురువారం రోజున ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 5000 మత్స్య శాఖ సంఘాలు ఉండగా అందులో 4300 ముదిరాజు సొసైటీ సంఘాలు ఉండగా, కేవలం 700 ఉన్న బెస్త కులస్తులకు ఏక పక్షంగా రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ నియమించడం సమంజసం కాదని ఆయన అన్నారు. మత్స్య శాఖ చైర్మన్ నియామకంలో తమ ముదిరాజులకు తీవ్ర అన్యాయం జరిగిందని, మరోమారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెజారిటీ సంఘాలను కాకుండా అతి తక్కువగా ఉన్న బెస్త కులానికి చైర్మన్ పదవి ఇవ్వడం తీరని అన్యాయని, చైర్మన్ నియామకపై పునరాలోచన చేసి తమ కులస్తులకు న్యాయం చేయాలని కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

## ఆదిలాబాద్ జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్న గోమాత ఫౌండేషన్ సభ్యులు

మావల జూన్ 20 ప్రజ్యజ్యోతి
ఆదిలాబాద్ జిల్లా అటే%శీ%డర్ కాలనిలోని ఓ ఇంటి పక్కన ఖాళీ స్థలానికి, గోడకి మధ్యలో ఒక ఆవు ఇరుకుంది అది గమనించిన కాలనీ




వాసులు,పురుషోత్తమ్' గోమాత సేవా ఫౌండేషన్ 'కు సమాచారం అందించారు, ఫౌండేషన్ చైర్మన్ వో టర్కర్ మరియు ఫౌండేషన్ సభ్యులు అక్కడికి చేరుకోనీ గోడ మధ్యలో ఇరుక్కున్న ఆవుని, అక్కడి గోడని యంత్రం సహాయంతో బద్దలు కొట్టి అవును సురక్షితంగా రక్షించి బయటకు తిసుఖరావడం జరిగింది, అటెండర్ కాలనీ వాసులు అవును సురక్షితంగా కాపాడిన గోమాత ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చత్రపతి శివాజీ స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

### బి జె ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జూన్ 20 ( ప్రజా జ్యోతి ):
హిందూ సామ్రాజ్య దినోత్సవం ( శివాజీ పట్టాభిశేఖ మహొత్సవం) సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ లోగల శివాజీ విగ్రహానికి



పూలమాల వేసి నివాళులర్పించిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యంను గడగడలాడించిన యోధుడు ఛత్రపతి శివాజీ స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ సమితి జిల్లా అధ్యక్షులు మెడిసెమ్మ రాజు, నాయకులు అంజుకుమార్ రెడ్డి, భూమయ్య, రాంనాథ్, సత్యనారాయణ గౌడ్ , రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, అరవింద్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవం

ప్రహజ్యోతి,నార్నూర్:
ప్రభుత్వ మండల్ ప్రజా పరిసత్ పాఠశాల నార్నూర్ నందు ఆల్బెండజోల్ టాబ్లెట్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతితీగా వైద్యులు రాంబాబు, హెల్త్ సూపర్ వైజర్ చౌహాన్ చరణ్ దాస్,ప్రధాన ఉపాధ్యాయులు రాథోడ్ చంద్రకళ ఏఎన్ఎం శిలా, జంగు బాయి హెల్త్ అసిస్టెంట్ చౌహాన్ ఈశ్వర్ అంగన్వాడీ టీచర్, ఉపాధ్యాయులు చౌహాన్ హరిచంద్, జాదవ్ శ్రీనివాస్,పాల్గొన్నారు



## చెంచు మహిళపై పాశవిక దాడి నీ ఖండిస్తున్నాం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 20
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం మొలచింతల పల్లి గ్రామంలో చెంచు మహిళపై జరిగిన అమానవీయ ఘటనపై ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక



శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం స్పందించారు. పాశవిక దాడిని ఖండించి, విచారం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి పాశవిక దాడులకు ఎవరూ పాల్పడిన ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ కు ఫోన్ చేసి.. కేసు దర్యాప్తు పురోగతిపై మంత్రి ఆరా తీశారు. ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ. మంత్రికి వివరించారు.
అమానుషంగా ప్రవర్తించిన నిందితులపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## జిల్లా న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 20
నూతనంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ బధావత్



సంతోష్ గురువారం జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం చాంబర్లో లో కొద్దిసేపు పలు అంశాలపై మాట్లాడారు. కలెక్టర్ వెంట అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ సర్వే పారదర్శకంగా పూర్తి చేయాలి:ప్రభుత్వ పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలి

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
### ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్ ప్రతినిధి(ప్రజా జ్యోతి)20 జూన్:
మిషన్ భగీరథ సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని, పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలని,సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గురువారం బిసనపల్లి మండల పరిధిలోని వట్టెం,రంగారెడ్డిపల్లి గ్రామాలలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ భగవత్ సంతోష్ ఆకస్మికంగా తనఖీ నిర్వహించి,రికార్డులను పరిశీలించి గ్రామాలలో భగీరథ సర్వే పూర్తి అయిందని శనివారం వరకు 100% సర్వే పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.మిషన్ భగీరథ ద్వారా అందుతున్న తాగునీటి సరఫరాను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు.నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు తెలిపారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.వట్టెం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను సందర్శించి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా ప్రతిరోజు పర్యవేక్షించాలని,విద్యార్థులకు ఏకరూప దుస్తులు,టెక్స్ట్ బుక్కులు,నోటుబుక్కులు పంపిణీ జరిగిందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు పనిచేయాలని ఇప్పటికే పాఠశాలల్లో యూనిఫామ్,పుస్తకాలు అందజేత పూర్తి అయిందని ఇంకా ఏమైనా వసతులు కావాలన్నా పూర్తి చేయాలని సంబంధించిన బడ్జెట్ను విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ అధికారులకు తెలిపారు.కలెక్టర్ వెంట డిపిఓ కృష్ణ,డిఇఓ గోవిందరాజులు,ఇన్చార్జి సీఈఓ గోపాల్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత రక్షణే లక్ష్యంగా పని చేస్తాం

### జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జానకి ధరావత్

మహబూబ్ నగర్ జూన్ 20 ( ప్రజా జ్యోతీ బ్యూరో )
జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన




లక్ష్యంగా పని చేస్తామని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జానకి ధరావత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన జానకి ధరావత్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురు వారం హర్షవర్ధన్ నుండి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా, విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## యోగాతో రుగ్మతలు దూరం

### సుప్రభాత్ హెల్త్ క్లబ్ కన్వీనర్ పాండురంగం

మహబూబ్ నగర్ జూన్ 20 ( ప్రజా జ్యోతీ బ్యూరో ) యోగాతో రుగ్మతలు దరిచేరవని సుప్రభాత్ హెల్త్ క్లబ్ కన్వీనర్ పాండురంగం అన్నారు. గురువారం భారత్ వికాస్ పరిషత్, సుప్రభాత్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన



కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సాధకులతో కలిసి యోగా ఆసనాలు వేశారు.హా యోగా వల్ల కలిగే లాభాలను వివరించారు.హా ప్రతినిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత తో పాటు శారీరక దారుఢ్యం కలుగుతుందన్నారు. ప్రతిరోజూ ఈ మైదానంలో ఉదయం ఉచితంగా యోగా నేర్పించ బడునని ఆసక్తి ఉన్నవారు హాజరు కావొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షుడు భూషణ్ పాండే, సెక్రటరీ రమేష్ చందర్, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, శంకరయ్య, వెంకటేశ్వర్లు, సుగుణ కానుగడ్డ యాదయ్య, బాలమణి, భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ సర్వే పూర్తి చేయాలి

**-మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులు వేగవంతం చేయాలి,**

**-ప్రభుత్వ పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలి,**

**- పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి,**

**క్షేత్రస్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాల, మిషన్ భగీరథ ఇంటింటా సర్వే కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్**

నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 20
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లాలోని అన్ని గ్రామాల్లో శనివారం వరకు మిషన్ భగీరథ త్రాగునీటి సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బిజినపల్లి మండలంలోని వట్టెం, రంగారెడ్డి పల్లి గ్రామంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ తాగునీటి ఇంటింటి సర్వేను గురువారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.వట్టెం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు గ్రామాల్లో సుమారు 80 శాతం మిషన్ భగీరథ తాగునీటి సర్వే పూర్తయిందని, శనివారం వరకు 100% సర్వే పూర్తి చేయాలని సర్వే చేస్తున్న సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురి లబ్ధిదారుల ఇండ్లను సందర్శించిన కలెక్టర్ వారితో మాట్లాడారు. మిషన్ భగీరథ నల్లాల ద్వారా త్రాగునీరు వస్తుందా? ప్రతిరోజు ఎన్నిసార్లు వస్తుంది, ఎంత



సమయం వస్తుంది అని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ తాగునీటిని ప్రజలు వృధా చేయొద్దని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వర్షాకాలం సీజన్ ఆరంభమైందున ఎప్పటికప్పుడు మురికి కాలువలను శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శి కు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ మంచిగా చేయించాలన్నారు. గ్రామంలో ఇంటి పన్ను వసూలు గురించి ఆరా తీశారు.
అనంతరం వట్టెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అందంగా, ఆదర్శంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్ బుక్స్ మరియు నోట్ బుక్స్ పంపిణీ జరిగిందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. అదేవిధంగా పాఠశాలలో



పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు పనిచేయాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలల్లో యూనిఫార్మ్, పుస్తకాలు అందజేత పూర్తయిందని, పాఠశాలల్లో ఇంకా ఏవైనా వసతులు కావాలన్నా వెంటనే పూర్తి చేయాలని అందుకు సంబంధించిన బడ్జెట్ ను విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట డిపిఓ కృష్ణ, డి ఈ ఓ గోవిందరాజులు, ఇంచార్జ్ సీఈఓ గోపాల్ నాయక్, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## నీట్ లీకేజీ పై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

### పేపర్ లీకేజీ పై నరేంద్ర మోడీ బాధ్యత వాయించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

గద్వాల్( ప్రజా జ్యోతి ) జూన్ 20:
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వైయస్సార్ సర్కిల్లో పిడిఎస్ యు




విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది.
ఈ సందర్భంగా పి డిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పి.హరీష్ మాట్లాడుతూ...ఎంబీబీఎస్,ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ ఎంట్రన్స్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులు,వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న అనుమానాలను ఉన్న దేశ ప్రధాని మోదీ స్పందించకపోవడం సిగ్గుచేటని,బిహార్ లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని,ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్రం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని నరేంద్ర మోడీ ప్రభుత్వం పై వారు మండి పడ్డారు
నిట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా? నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తుందో స్పష్టంగా అర్థం అవుతున్నది.ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే.బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా అర్థమయితున్న కనిపిస్తున్న పరిస్థితి.ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు.ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు,విద్యార్థుల సమాధానం చెప్పాలన్నారు.కేంద్రం ప్రభుత్వన్ని నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు,విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాంను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు పేరుతో,కన్సల్టెన్సీల పేరుతో పెపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థులకు,దేశ ప్రజలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు రాముడు,రవి, తేజ,నాయకులు కార్తీక్, హర్ష, సునీల్,రాముడు, పాటు విద్యార్థులు పాల్గొన్నారు. కార్తీక్, హర్ష, సునీల్,రాముడు, పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేయాలి

నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి)-20 జూన్ :
నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్ లో గురువారం ఆల్ పార్టీస్,విద్యా సంఘాల ఆధ్వర్యంలో నీట్ పరీక్ష రద్దు పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొని నీట్ పరీక్షలో జరిగిన కుంభకోణాన్ని కేంద్ర ప్రభుత్వం సిబిఐ ద్వారా



దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.ముస్లిమ్ హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నిజాముద్దీన్ మాట్లాడుతూ కష్టపడి చదివిన విద్యార్థులకు ఈ పరీక్ష నిరుత్సాహపరిచిందని, మరి కొంతమంది విద్యార్థులు పేపర్ లీకేజీ తో అర్హత ఉన్న విద్యార్థులు కూడా పాస్ అవ్వడం జరిగిందని పరీక్షను రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించాలని,లేనియెడల విద్యార్థి సంఘాలతో కలిసి రద్దు అయ్యేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి) 20 జూన్ :
నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నేటి నుండి (శుక్రవారం 21 నుండు 24 వరకు) నాలుగు రోజులపాటు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు:జిల్లా కలెక్టర్.ఆదర్శ్ సురభి
### పాఠశాలల అభివృద్ధికి కృషి:ఎమ్మెల్యే. మేఘా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రజా జ్యోతి):
నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు.గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్



బాలికల ఉన్నత పాఠశాలలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) తినిపించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు.ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని తెలిపారు.
దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం,సరైన ఎదుగుదల ఉండకపోవడం,తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు.ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈరోజు అల్బెండజోల్ మాత్రలు తప్పకుండా తినిపించాలని సూచించారు.ఈరోజు ఎవరైనా మాత్ర తినకుండా మిగిలిపోయిన వారికి జూన్ 27వ తేదీన ఇంటింటికీ తిరిగి మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.పరిశుభ్రత పాటించడం ద్వారా మలేరియా సహా అనేక



రోగాలను దరి చేరనియకుండా రక్షించుకోవచ్చని సూచించారు.
పాఠశాలల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి
ప్రతి ఒక్క చిన్నారికి నులిపురుగుల మాత్రలు వేసి రక్త హీనత నివారణకు కృషి చేయాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం, నీటి పారుదల, విద్యుత్ రంగాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తాను ఇచ్చిన మాటకు కట్టుబడి పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ప్రధానంగా బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పుట్టపాకుల మహేష్, జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారి జయ చంద్ర మోహన్, జిల్లా ఉప వైద్యధికారి శ్రీనివాసులు, మునిసిపల్ కమీషనర్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మ్యాన్ హెూల్ నిర్మాణం చేపట్టాలి

అలంపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 20:
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో రోడ్డుపై మ్యాన్ హెూల్ ప్రమాదకరంగా ఉంది. మ్యానువల్ నిర్మాణం చేపట్టాలని పలుమార్లు మున్సిపల్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు వాపోతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం అంతర్గత రోడ్లపై పైప్ లైన్ కోసం తవ్వడం జరిగింది. మ్యానువల్ పై భాగం ఉండాల్సిన రింగ్ ను ఏర్పాటు



చేరుకోవడంతో ప్రమాదకరంగా ఉంది. ఈ విషయం మున్సిపల్ ఏఈ మేఘనాథ్ గౌడ్ ను అడుగగా మూడు రోజుల్లో మ్యాన్ హెూల్ నిర్మాణం చేపడతామని తెలిపారు.

## జీరో బిల్లుకు నోచుకోని 19 వందల మీటర్లు

అలంపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 20: జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణం,మండలం పరిధిలోని గ్రామాలలో దాదాపు 1900 కరెంటు మీటర్లు జీరో బిల్లు కింద నమోదు కాలేదని తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ ల పథకాల అమలులో భాగంగా ఉచిత విద్యుత్తు



ప్రకటించడం జరిగింది. 200 యూనిట్ల లోపు కరెంట్ బిల్లు వచ్చిన వారికి ఉచిత విద్యుత్తు వర్తిస్తుందని చెప్పారు. ప్రజా పాలన కింద ఉచిత విద్యుత్కు సంబంధించిన దరఖాస్తులను విద్యుత్ వినియోగదారుల నుండి తీసుకోవడం జరిగింది. ఉచిత విద్యుత్తు పథకంలో భాగంగా కొందరికి మాత్రమే జీరో బిల్లు వచ్చింది. జీరో బిల్లు కింద రానివారు అధికంగా ఉన్నారు. సంబంధిత అధికారులను ఈ విషయం అడుగగా కంప్యూటర్లు నమోదు చేసేటప్పుడు... రిసిప్ట్ నెంబర్లు తప్పు కొట్టడం, పాత రేషన్ కార్డు నెంబరు ఇవ్వడం, నమోదు చేసే క్రమంలో చిన్నచిన్న పొరపాట్లు జరిగి ఉండొచ్చని చెబుతున్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఇ శరత్ కుమార్ ని అడుగగా మండల పరిధిలో మొత్తం గృహ వినియోగదారులకు సంబంధించి 7300 మీటర్లు ఉన్నాయన్నారు. జీరో బిల్లు కింద 4600 మీటర్లు నమోదు కాగా దాదాపు 1900 మీటర్లు కాలేదన్నారు. ఇందులో ఒక్క రేషన్ కార్డుకు ఒక మీటర్ మాత్రమే వర్తిస్తుందన్నారు. అర్హత కలిగిన గృహ వినియోగదారుల మీటర్లు 1200 ఉంటాయన్నారు. జీరో బిల్లు కింద నమోదు కాని గృహ వినియోగదారులు మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన కరెంట్ బిల్లులను చెల్లించాల్సి ఉంటుందని విద్యుత్ శాఖ ఏఇ తెలిపారు. జీరో బిల్లు కింద నమోదు కాని వినియోగదారులు ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ప్రజా పాలన కింద అందరిలాగే దరఖాస్తు ఇచ్చామని, కంప్యూటర్లో నమోదు కాకపోవడం వల్ల మళ్లీ మూడు నెలలు కరెంటు బిల్లులు ఎలా చెల్లించాలి అని వినియోగదారులు వాపోతున్నారు.

## మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల ఇంటింటి సర్వే ఈ వారంలోగా పూర్తికావాలి

### సీజనల్ వ్యాధుల నివారణకు కార్యాచరణ ప్రణాళికా పకడ్బందీగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్20(ప్రజా జ్యోతి):
జిల్లాలోని ప్రతి ఇంటింటికీ తిరిగి మిషన్ భగీరథ నీళ్ళు వస్తున్న తీరు సమస్యల పై చేపడుతున్న సర్వే ఈ వారాంతంలోగా పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారులు, ఎంపిఓ లను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీఓ లు, ఎంపీఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ప్రతి ఇంటికి సరిపడ స్వచ్ఛమైన తాగు నీరు అందుతుందా లేదా అన్ని క్షేత్రస్థాయిలో చేపడుతున్న ఇంటింటి సర్వే వేగవంతంగా చేసి వారాంతానికి పూర్తి అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఎంపీడీవోలు ఎంపీవోలు పంచాయతీ సెక్రెటరీలకు ఇచ్చినటువంటి లక్ష్యాలు మాత్రమే కాకుండా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.సర్వే పూర్తి అయిన గ్రామము నుండి పంచాయతీ సెక్రెటరీ ద్వారా నివేదిక అందజేయాలని సూచించారు.
వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలు
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వాటిని నివారించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామంలోని మురుగు కాలువలను గుర్తించి అందులోని పుడుకుపోయిన మట్టి, చెత్తా చెదారాన్ని ముందుగా తొలగించాలని సూచించారు.అదేవిధంగా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అందులో భాగంగా అంగన్వాడి ఆశా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామంలో ఎక్కడ నీటి నిలువ లేకుండా శుభ్రం చేయించాలన్నారు.ప్లాస్టిక్ బాటిల్ లు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి ట్యాంకులు కూలర్లలో నీటి నిల్వలు ఉంటాయని వాటిని తొలగించడమే డ్రై డే అని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నెలలు ఉండే చోట గాంభూజియా చేపలు ఆయిల్ బాల్స్ వదలాలని అదేవిధంగా దోమల నివారణకు ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సూచించారు.ప్రతి నెలలో 1, 11, 21వ తేదీలలో మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయించాల్సి ఉంటుందని అందులో భాగంగా రేపు 21వ తేదీన జిల్లాలోని ప్రతి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంక్ శుభ్రం చేయకముందు ఒక ఫోటో శుభ్రం చేశాక ఒక ఫోటో తీసి పంపించాలని ఆదేశించారు.అవసరమైన చోట అవసరమైన మేరకు ట్యాంక్ లలో ఆలం కలపడం, క్లోరినేషన్ చేయడం వంటివి చేపట్టాలని ఆదేశించారు.గ్రామాల్లో ఎక్కడైనా పరిశుభ్రత లేకుండా వ్యాధులు ప్రబలితే అందుకు పంచాయతీ సెక్రెటరీలు బాధ్యత వహించాల్సి ఉంటుందనీ హెచ్చరించారు.ప్రతి గ్రామ పంచాయతి లో హాజరు రిజిస్టరు ఉండాలని అందులో మల్టీ వర్కర్ల సంతకాలు కచ్చితంగా ఉండాలన్నారు.రేపటినుండి తనతో సహా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈఓ, డిపిఓలు గ్రామాలలో ఆకస్మిక సందర్శనలు చేస్తారని తెలిపారు.జడ్పి సి. ఈ. ఓ యాదయ్య, డి.ఎల్.పి. ఓ రఘునాథ్ రెడ్డి, ఎంపీడీఓ లు, డి.పి. ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు గ్రామంలో మెగా వైద్య శిబిరం

రాయపర్తి మండలం జూన్ 20 ప్రజా జ్యోతి.మండలంలోని కొత్తూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం ఉదయం 9 గంటలకు ఏకశిలా హాస్పిటల్స్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందనీ ఆసుపత్రి వైద్యులు.సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య సేవలు జనరల్ మెడిసిన్ గైనకాలజీ పీడియాట్రి క్స్.ఆర్థోపెడిక్స్ పల్మనాలజీ.కార్డియాలజీ అవసరమైన వారికి ఉచిత పరీక్షలు బిపి, షుగర్, ఈ .సి. జీ.,2డి.e. కొ చేయబడును ఉచిత మందులు ఇవ్వబడును అవకాశాన్ని సూర్య తండా ఏకే తండా కొత్తూరు గ్రామ ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ వారు తెలిపారు.

### నిరుపేద కుటుంబానికి ఆదుకున్న ఎస్ఆర్.ఆర్. అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి మండలం జూన్ 20 ప్రజా జ్యోతి. రాయపర్తి మండలంలోని బురాన్ పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన డి కొండ ఐలయ్య ఇటీవల మృతిచెందంగా అతనికి అంగవైకల్యం గల ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు.నిరుపేద కుటుంబం అని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్టి సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్ ఈ విషయాన్ని పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎస్ఆర్.ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. సుధాకర్ ద్వారా నిత్యావ సర సరుకులు పంపిణీ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ 28 వార్డులో ట్రాఫిక్ సమస్యలు



జనగామజూన్20(ప్రజాజ్యోతి ): జనగామ జిల్లా కేంద్రంలో రోజు రోజుకు ట్రాఫిక్ ఇబ్బందు లు ఎదుర్కొంటున్నా ప్రజలు... జనగామ కి చుట్టూ పక్కన గ్రామలలో నుండి ప్రజలు వర్తకం మరియు ఇతరత్రా కారణంగా వస్తూపోతూ ఉంటారు... ఈ తరుణంలో 28వ వార్డులో ఉప్పలమ్మ టెంపుల్ దాటాక పాదరక్షక వారితో పాటు వాహనా దారులకు ఇబ్బందులు గురిఅవుతున్నారు.. ఇక్కడ కాల్వ దగ్గరలో రైల్వే కాంపౌండ్ వాల్ గత సంవత్సరంలో కూలిన సంఘటన చోటుచేసుకున్నా విషయం మనకు తెలిసిందే... మెయిన్ రోడ్డు మీద కూలిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతున్న పట్టించుకున్న నాదుడే లేకుండా పోయింది... మున్సిపల్ సిబ్బంది చొరవ తీసుకొని వెంటనే సరిచేసి ఇబ్బందులు లేకుండ చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## పోగొట్టుకున్న మొబైల్స్ బాధితులకు అప్పగింత



ఏటూరునాగారం జూన్ 20,(ప్రజా జ్యోతి): ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన ఎల్ రాము డిగ్రీ కాలేజీ వద్ద. తన ఫోన్ పోగొట్టు కోవడం జరిగింది.కన్నాయిగూడెం మండలం కంతనపల్లి గ్రామానికి చెందిన ఎన్ నాగేష్ ఏటూరు నాగారం మండల కేంద్రంలోని వర ప్రసాద్ హాస్పిటల్ వద్ద తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది. పైన పేర్కొన్న బాధితులు ఈ నెల 16 న రోజున తమ మొబైల్ ఫోన్లు పోవడం జరిగిందని ఫిర్యాదు చేయడం జరిగింది.ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ హెచ్ ఓ ఎస్ కే. తాజుద్దీన్. పోగొట్టుకున్న బాధితులకు మొబైల్ ఫోన్లను రికవరీ చేసి అప్పగించారు. ఎవరైనా తమ మొబైల్ లను ఎక్కడైనా మర్చిపోయిన, పోగొ ట్టుకున్న, ఎవరైనా దొంగలించిన తమ మొబైల్ ఐఎంఐ నెంబర్. తో తమకు ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీ ఈ ఐ ఆర్ పోర్టల్ కానిస్టేబుల్ హరీష్ పాల్గొన్నారు.

## ఆర్బీఎస్కే ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి) ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గుత్తికోయగూడంలో జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్బంగా ఏటూరునాగారం ఆర్బీఎస్కే డాక్టర్ బి.నరహరి,వైద్య బృందం ఆధ్వర్యంలో గురువారం 01 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది.ఈ సందర్బంగా ఆర్బీఎస్కే డాక్టర్ బి.నరహరి మాట్లాడుతూ..నులిపురుగుల నివారణ ఆవశ్యకత, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత, బోజనానికి ముందు,ఆ తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. మల మూత్ర విసర్జన సమయంలో తప్పనిసరిగా పాదరక్షలు ధరించాలని, ఆరోగ్యనియమాలు తెలిపి వాటిని పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొండాయి వైద్యాధికారి డా.హెచ్.ప్రణీత్ కుమార్.ఫార్మసిస్ట్ భాస్కర్, ఏఎన్ఎం సమ్మక్క,ఆశా వర్కర్లు జయ,మల్లీశ్వరి సునీత తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులకు ఎవరు సహకరించొద్దు



వెంకటాపురం ఎస్సై కే. తిరుపతిరావు

వెంకటాపురం జూన్ 20 (ప్రజాజ్యోతి) ములుగు జిల్లా వెంకటాపురం మండలం మారుమూల అటవీ ప్రాంతమైన తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కలిపాక గ్రామంలో గురువారం వెంకటాపురం ఎస్సై కె. తిరుపతిరావు ఆధ్వర్యంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ.. అపరిచిత,అనుమానిత వ్యక్తులు ఎవరైనా మీ గ్రామ పరిసర ప్రాంతాలలో సంచరించినట్లయితే వెంటనే పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని గ్రామస్తులకు వివరించడం జరిగింది.అలాగే సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. కలిపాక గ్రామం మారుమూల ప్రాంతం కావడంతో చుట్టూ వాగులు వంకలు ఉండడంతో రాబోయే వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున. గ్రామస్తులు ఎవరు వాగుల్లోకి చేపలు పట్టడానికి గాని,వాగులో ఈత కొట్టడానికి గాని వెళ్ళకూడదని గ్రామస్తులకు తగుచూచనలు చేయడం జరిగింది.గ్రామీణ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నతమైన చదువులు చదువుకొని ఉద్యోగ,ఉపాధి రంగాలలో ముందుకు సాగాలని, ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిఆర్పిఎఫ్ సిబ్బంది.సివిల్ పోలీసులు.కలిపాక గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ

తొర్రూరు, జూన్ 20 ( ప్రజా జ్యోతి ) తొర్రూరు మండలం హరిపిరాల హైస్కూల్ లో గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బీ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆహారం, ఇతర పదార్థాలు తినే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, స్వచ్ఛమైన నీరు, వేడి ఆహార పదార్థాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. పరిసరాలలో పరిశుభ్రముగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం రవి, సుధాకరా చారి, చంద్ర ప్రకాష్, మధుకర్, రాజేశ్వర్, కుమార్, శంకర్, సంపత్, నారాయణ, సంపత్ కుమార్, మహేందర్, రవీందర్, శ్రీనివాసులు, రాజు, రవి, సతీష్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన యస్ఐ టివిఆర్ సూరిని కలిసిన మండల కాంగ్రెస్ శ్రేణులు



-శాలువాతో సత్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.

మంగపేట మండలం జూన్ 20 ప్రజాజ్యోతి. మంగపేట మండల పోలీస్ స్టేషన్ కు నూతన యస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన టివిఆర్ సూరి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా హ్యూమన్ రైట్స్ & ఆర్టిఐ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, జిల్లా సెక్రటరీ లు మాసిరెడ్డి వెంకట్ రెడ్డి, తూడి భగవాన్ రెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గంగెర్ల రాజారత్నం, ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిగొండ కాంతారావు, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి యంపల్లి సమ్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు టీవీ హిదాయతుల్లా, మండల సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎర్రంగారి సురేష్, చందర్లపాటి శ్రీనువాస్, తాతినేని హరికృష్ణ, బసరికాని హరికృష్ణ, బోడ బొర్రయ్య, శానం సత్యం, మాటూరి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన యస్ఐ టివిఆర్ సూరిని కలిసిన కాకులమర్రి



మంగపేట మండలం జూన్ 20 ప్రజాజ్యోతి. మంగపేట మండల పోలీస్ స్టేషన్ కు నూతన యస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన టివిఆర్ సూరి ని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మంగపేట మండల పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, జిల్లా నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, కుర్బన్ అలీ,మండల నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, చిలకమర్రి రాజేందర్, మాలికంఠ శంకర్, రఘు, చల్లగురుగుల తిరుపతి, దంతానపల్లి నరేందర్, సొసైటీ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కని శ్రీనివాస్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, తిమ్మంపేట గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్, మండల నాయకులు, తదితరులు పాలుగోన్నారు.

# ఆదివాసీలకు అండగా ఎర్రజెండా



వెంకటాపురం జూన్ 20 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివాసీలు నిలువ నీడ ఇంటి స్థలం కోసం చేస్తున్న పోరాటానికి సీపీఐ(ఎం)పార్టీ అండగా ఉంటుందని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబ శివ,గ్యానం.వాసు హామీ ఇచ్చారు.మండల పరిధిలోని బొదాపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో సీపీఐ(ఎం) ఆలుబాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీలు ఇంటి స్థలాల కోసం పాకలు వేశారు.ఈ ప్రాంతాన్ని సీపీఐ(ఎం) బృందం గురువారం పరిశీలించారు. పేదల న్యాయపోరాటానికి పూర్తిస్థాయిలో అండగా ఉంటామని నాయకులు ఆదివాసీల కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి.సాంబశివ, గ్యానం.వాసు మాట్లాడుతూ..ప్రభుత్వ స్థలాన్ని కొందరు అన్యాక్రాంతం చేయాలని ప్రయత్ని స్తున్నారని.

ఈ విషయాన్ని పలు మార్లు రెవెన్యూ శాఖ అధికారులకు పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశామన్నారు.అస్థలం ఇంటి స్థలంలేని ఆదివాసీలకు కేటాయించాలని వినతి పత్రంలో కోరినట్లు వివరించారు.కానీ ఈ స్థలాన్ని ఆదివాసీ పేదలకు కేటాయించక పోగా ఒక రెవెన్యూశాఖ ఉద్యోగే ఆ స్థలం కబ్జా చేయాలని చూస్తుంటే అతనిపై చర్యలు తీసుకోకుండా అతనికే రెవెన్యూశాఖ అధికారులు సహకారం అందిస్తున్నారని ఆరోపించా రు. అందుకే నిలువ నీడ లేని ఆదివాసీలు ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం గుడిసెలు వేశారని వివరించారు. ఆ దివాసీల పోరాటానికి పార్టి అండగా ఉంటుందని అదివాసీ లకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కుమ్మరి. శ్రీను,నాయకులు పాండా. శ్రీను,కృష్ణ, తోటపల్లి. రాము, ఆదివాసీలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



రాయపర్తి మండలం జూన్ 20 ప్రజా జ్యోతి.రాయపర్తి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నట్టల మందుల పంపిణీ చేసినట్లు అడిషనల్ డి ఎం ఎండు హెచ్ ఓ సుదార్ సింగ్ తెలిపారు. ప్రతి విద్యార్థికి నటల మందు వేయించాలని కోరారు.1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు విధిగా నటల మందును వేయించుకోవాలని కోరారు. నివారణకు కోసం ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు మాత్రమే అల్బెండజోల్ మాత్ర సగభాగాన్ని కత్తిరించి నీటిలో కలిపి వేయించాలని కోరారు. 1నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు ఒక మాత్రను పొడిచేసి నీటిలో కలిపితే రాగించాలని కోరారు అలాగే మూడు నుంచి 19 సంవత్సరాలు విద్యార్థులకు మొత్తం మాత్రమే వేయించాలని కోరారు. నట్టలు కడుపులో ఉండడం వలన విద్యార్థులలో ఆకలి మందగించడం బరువు తగ్గడం రక్తలేమి సమస్యలు ఏర్పడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం సురేష్ ఇంచార్జ్ ఇంచార్జివైద్యాధికారి, కృష్ణమూర్తి అంగన్వాడి సూపర్వైజర్ సత్యవతి ఏఎన్ఎం జయలతా తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



మంగపేట మండలం జూన్ 20 ప్రజాజ్యోతి. మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన అనుముల అప్పిరెడ్డి, కమలాపురం గ్రామానికి చెందిన బండారి నర్సమ్మ ఇటీవల గుండె జబ్బుతో మృతి చెందగా విషయం తెలుసుకున్నబీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగాఆ భగవంతుని ప్రార్థించి, మృత్తుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, జిల్లా నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, కుర్బన్ అలీ,మండల నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, చిలకమర్రి రాజేందర్, మాలికంఠ శంకర్, రఘు, చల్లగురుగుల తిరుపతి, దంతానపల్లి నరేందర్, సొసైటీ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కని శ్రీనివాస్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, తిమ్మంపేట గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్, మండల నాయకులు, తదితరులు పాలుగోన్నారు.

## వర్షాలు వరదలపై అవగాహన సదస్సు



రేగొండ,ప్రజా జ్యోతి జూన్ 20: రేగొండ మండల ప్రజా పరిషత్ కార్య లయం లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి పున్నం లక్ష్మీ రవి అధ్యక్షతన భారీ వర్షాలు మరియు వరదల పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలు వరదల వల్ల జరగబోయే నష్టాలకు తగినటువంటి నివారణ చర్యలు గ్రామస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు ,గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు శ్రద్ధ తీసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఆస్తి నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారికి సూచించడం జరిగింది. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు తగిన సహాయ చర్యలు చేపట్టి వారిని సురక్షితంగా వేరే ప్రాంతాలకు తరలించాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తాసిల్దార్ సత్యనారాయణ అన్ని జిపిల ప్రత్యేక అధికారులు ఐకెపి సిబ్బంది, వైద్య సిబ్బంది, ట్రాన్స్ కో ఏఈ ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ ఇరిగేషన్, వెటర్నరీ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు హాజరవడం జరిగింది.

## అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనంకు ఆహ్వానం

### జ్యోతిషవాస్తు బ్రహ్మ శ్రవణ్ శాస్త్రికి దక్కిన అరుదైన అవకాశం



వరంగల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20( ప్రజా జ్యోతి ): ఇంటర్నే షనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఐవిఎఫ్ఎ ఆధ్వర్యంలో ఈ నెల 23న న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వేద జ్యో తిష సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన జ్యోతి షవాస్తు బ్రహ్మ బూరుగుపల్లి శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అందింది. ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ యుఎస్, ఇండి యా చార్టర్లు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మేళనంలో పా ల్గొనేందుకు అవకాశం దక్కింది. న్యూఢిల్లీలోని ప్రఖ్యాత ఇంట ర్నేషనల్ హోటల్ రాడిసన్ బ్లూ లో నిర్వహించనున్న ఈ సద స్సుకు దేశ, విదేశాల నుండి వేద జ్యోతిష పండితులు హాజరవు తున్నారు. ఆధునిక సమాజంలో ప్రజలకు ఎదురవుతున్న సవా ళ్ల కు జ్యోతిష శాస్త్రం తమ పరిధిలో నూతన పరిష్కారాలు కను గొనే దిశగా చర్చలు సాగనన్నాయి. హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో 2006- 08లో ఎంఏ జ్యోతిష్య శాస్త్రం అభ్యసించిన శ్రవణ్ శాస్త్రి అప్పటి నుండి ప్రొఫెషనల్ ఆస్ట్రాల జర్ గా సేవలందిస్తున్నారు..వివాహ సమయం- జ్యోతిష ప్ర భావం అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని సమర్పించారు. జాతక సమస్యలు -జ్యోతిష్య పరిష్కారాలు (ఆస్ట్రాలజికల్ రెమె డీస్) అనే అంశంపై తర్ఫీదు పొందుతున్నారు. నెక్కొండ మం డలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజి కల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రవణ్ కుమార్ (శ్రవన్ శాస్త్రి)కి తెలంగాణ ప్రాంతం నుంచి ఢిల్లీ సదస్సుకు హాజర వుతున్న నలుగురిలో తనకు ఒక్కరిగా అవకాశం లభించడం ప ట్ల హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ అరుదైన అవకాశం కల్పిం చడంలో సహకరించిన నిర్వాహకులకు శనివారం శ్రవణ్ పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. న్యూఢిల్లీలో ఈనెల 21 ,22 వ తేదీలలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తమ బృందం పా ల్గొననున్నట్లు తెలిపారు. శ్రవణ్ శాస్త్రికి పలువురి అభినందన లు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా,వినియోదారుల ఫోరం, సమా చార హక్కు చట్టం,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధిగా అహ ర్నిశలు శ్రమిస్తున్న శ్రవణ్ శాస్త్రి జ్యోతిష్య శాస్త్రంలో కూడా రాణి స్తూ అంతర్జాతీయ వేద జ్యోతిష్య సమ్మేళనానికి ఆహ్వానం అందడం పట్ల పలువురు,అభినందనలు తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ,వినియోగదారుల ఫోరం, సమాచార హక్కు చట్టం సంఘాల రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జోలికి వస్తే ఊరుకోం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం

భువనగిరి,జూన్ 20 (ప్రజాజ్యోతి)
గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం పాల్గొని మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం శాసన సభ్యులు,కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జోలికి వస్తే అతనిపై అబాండాలు మోపితే క్షమించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు.ఈనెల 15వ తేదీన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండం సంజీవరెడ్డి భువనగిరి మండలం చందు పట్ల,గ్రామానికి చెందిన వల్లం దాస్ ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించి,ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదని అన్నారు.అదే విధంగా గత జిల్లా పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఆదినారాయణ కి జడ్పిటిసిగా అవకాశం ఇచ్చి ఆర్థికంగా తోడ్పాటునందించి కాంగ్రెస్,పార్టీలో తగిన గౌరవాన్ని కల్పించిన ఎమ్మెల్యే కుంభం పై లేనిపోని ఆరోపణలు చేయడం,దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీలో గ్రూపులను ప్రోత్సహిస్తూ స్థానిక పిఏసిఎస్ చందుపట్ల బ్యాంకు చైర్మన్ మందడి లక్ష్మి



నరసింహారెడ్డి పై సొంత పార్టీ వ్యక్తిపై ఆరోపణలు సృష్టించి,మొన్న జరిగిన టువంటి స్థానిక ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించి ఎమ్మెల్యే గా కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి టికెట్ కేటాయిస్తే, పని చేయకుండా,తాను పోటీలో నిలవడం ఆపై డబ్బులు అడగడం అదేవిధంగా ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,కి మరియు పట్టభద్రుల ఉప ఎన్నికలైన తీన్మార్ మల్లన్నకు ప్రచారం చేయ కుండా బి ఆర్ ఎస్ పార్టీకి అమ్ముడుపోయి,పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించిన వల్లందాసు ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీతో వారికి ఎలాంటి సంబంధం లేదని అతడు ఇష్టాను సారంగా మాట్లాడు తూస్థాయికి మించి ఆలోచన చేస్తూ ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం సరికాదని ఇలాంటివి చిల్లర మాటలు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామణి తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎలిమినేటి కృష్ణారెడ్డి వర్కింగ్ అధ్యక్షులు పాశం,శివానంద్ చందుపట్ల,పిఏసిఎస్ బ్యాంకు చైర్మన్ మందడి లక్ష్మి నరసింహా రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లంల,జంగయ్య డిసిసి,ప్రధాన,కార్యదర్శి నుచ్చు నాగయ్య,నానం కృష్ణ చిన్నం శ్రీనివాస్,ఏడు మేకల మహేష్ బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

# ఆల్బెండజోల్ తో నులిపురుగుల నుండి రక్షణ పొందాలి

ఎంఈఓ బోయినీ లింగయ్య, ఎంపీవో భీమ్ సింగ్ నాయక్

తుంగతుర్తి జూన్ 20 (ప్రజా జ్యోతి)
ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులి పురుగుల నుండి రక్షణ పొందాలని మండల విద్యాశాఖ అధికారి బోయినీ లింగయ్య, ఎంపీఓ భీమ్ సింగ్ నాయక్ అన్నారు. జాతీయ నులి పురుగుల



నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన బాలికల గురుకులంలో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మందుల పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల బారి నుండి రక్షణ పొంది ఎనిమియా తదితర జబ్బులు రాకుండా మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్నారు.వ్యక్తిగత పారిశు ద్యం పట్ల జాగ్రత్త వహించాలని, అంటు వ్యాధులను నివారిస్తు భవితవ్యానికి నాంది పలకాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులని వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, చిన్న వయస్సు నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, ఆరోగ్యవంతమైన అలవాట్లు, నడవడికతో మంచి విజయాలు సాధించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నీలా రాణి, డాక్టర్ లింగమూర్తి, పీహెచ్ఎన్ సైదమ్మ, వైద్య సిబ్బంది భారతి, చారి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి ధరకాస్తుల పరిష్కారంలో జాగ్రత్తగా ఉండాలి

రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నల్లగొండ జూన్ 20(ప్రజాజ్యోతి):
గురువారం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్





లో ధరణి సమస్యలపై కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మిస్సింగ్ సర్వే నెంబర్స్, పెండింగ్ మ్యుటేషన్స్, కోర్టు కేసులు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఏ మాడ్యూల్ వచ్చినప్పుడు ఏ అంశాలను పరిశీలన చేయాలి అనే విషయాలతో రిమార్క్స్ తప్పులుబులేకుండా రాయాలన్నారు. సమస్యలు ఎక్కడున్నాయో గుర్తించి చెక్ లిస్టులో పొందుపరచాలని సూచించారు. ధరణి సమస్యల పరిష్కారంలో ఏ అనుమానం వచ్చిన తాము అందుబాటులో ఉంటామని, జాగ్రత్తగా, క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు సత్వరమే పరిష్కారం అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టరేట్లోని విభాగాల అధిపతులు సిబ్బంది హాజరయ్యారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలంటూ డిఇఓ కు ఫిర్యాదు చేసిన పలు విద్యార్థి సంఘాలు

మిర్యాలగూడ, జూన్ 20,( ప్రజా జ్యోతి ):
మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీని, విద్యా వ్యాపారాన్ని తక్షణమే అరికట్టాలని,నిర్లక్ష్యం గా ఉన్న స్థానిక విద్యాశాఖ అధికారులపై గురువారం జిల్లా విద్యాశాఖ అధికారికి బీసీ విద్యార్థి సంఘం, మాల మహానాడు విద్యార్థి విభాగం, ఎమ్మార్పీఎస్ ల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఫస్ట్ క్లాస్ విద్యార్థికి అన్ని ఫీజులతో కలిసి సుమారు లక్ష రూపాయల వరకు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లా పట్టిపీడిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రతి ప్రైవేటు పాఠశాల యాజమాన్యం పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్, షూస్, టై, బెల్టు పాఠశాల ఆవరణలోనే అధిక ధరలకు విక్రయిస్తున్న కూడా ఎంఈఓ పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని అనేక ప్రైవేటు పాఠశాలలో కనీస వసతులు లేకున్నా కూడా అక్రమ పర్మిషన్ తెచ్చుకొని కార్పొరేట్ స్థాయిలో పేద విద్యార్థుల తల్లిదండ్రుల



నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ వారి రక్తం తాగుతున్నారని అన్నారు. తక్షణమే అన్ని ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసి అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలని డి ఇ ఓను కోరినట్లు తెలిపారు. స్పందించిన డిఇఓ మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేయాలని ఎం ఇ ఓ కు మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు కర్నాటి యాదగిరి, టిఎంఆర్పిఎస్ మిర్యాలగూడ మండల అధ్యక్షుడు బట్టు శ్రీకాంత్,వెంకటేష్,నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు ప్రయాణించాలి.

మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంట కండ్ల జగదీష్ రెడ్డి.

నాగారం జూన్ 20 ప్రజా జ్యోతి.
యువత స్వయం ఉపాధి తో స్వశక్తితో ఎదగాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.గురువారం నాగరం మండలం కేంద్రంలోని నాగారం



బంగ్ల గ్రామ శివారు లోని జాతీయ రహదారి 365 బి హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా నాగారం బంగ్లా గ్రామానికి చెందిన గంట యాదగిరి ఏర్పాటు చేసిన పద్మావతి రెస్టారెంట్ ధాభ ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఆధునిక పోటీ ప్రపంచంలో ఆర్థికంగా యువత మంచి మార్గంలో ఎదగాలంటే స్వయం ఉపాధి నీ ఎంచుకోని సరైన మార్గం అని మండల ప్రాంత ప్రజలకు రుచికరమైన ఆహారాన్ని ఏర్పాటు చేయడం సంతోష కరము అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణీ వెంకన్న, బీఆర్ఎస్ నాగారం మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య,ఈదుల కిరణ్,కత్తుల వెంకన్న,చిప్పల పల్లి సోమయ్య, కన్నబోయిన మల్లేష్ ,మంచినీళ్ళ మహేందర్,అంజి,కుమార్, గంగయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి రఘువీర్, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ల ఆధ్వర్యంలో ఘనంగా జానా, ఉత్తమ్ ల పుట్టినరోజు వేడుకలు

మిర్యాలగూడ, జూన్ 20,( ప్రజా జ్యోతి ):
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ



సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ల జన్మదిన వేడుకలను గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీక్యాంపు కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ), డిసిసి అధ్యక్షుడు ముఖ్య అతిథులుగా పాల్గొని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేకును తెప్పించి కట్ చేశారు. కార్యకర్తలకు స్వీట్లను పంపిణీ చేశారు. ఎంపీ,ఎమ్మెల్యేలు మాట్లాడుతూ వారు చేసిన సేవలను కొనియాడారు. యువజన కార్యకర్తలకు వారి పోరాట పటిమ ఆదర్శనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్, తలకొప్పుల సైదులు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం ఎ సలీం, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరీఫ్,మండల పార్టీ అధ్యక్షులు మాలి కాంత రెడ్డి, కాకునూరి బసవయ్య, పట్టణ వర్కింగ్ అధ్యక్షులు పొదిల వెంకన్న, మేడ సురేందర్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల శారీరక ఎదుగుదలకు ఆల్బెండజోల్ తప్పని సరి:

మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత

హుజూర్ నగర్ జూన్ 20 (ప్రజా జ్యోతి)
పిల్లల శారీరక ఎదుగుదలకు ఆల్బెండజోల్ తప్పని సరి అని మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత అన్నారు.



గురువారం పట్టణంలోని వి వి యం పాఠశాల నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగుల వల్ల చిన్నారుల్లో కలిగే అనారోగ్యాన్ని గుర్తించి దూరం చేసేందుకు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు ఇంటర్మీడియట్ కళాశాలలో ఒకటి నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 మాత్రలను అందచేసారని తెలిపారు. చిన్నారుల కడుపులో నులిపురుగుల వల్ల రక్తహీనత కలిగి శారీరక ఎదుగుదలలో లోపం మరియు అలసట చదువుల్లో వెనకబడి పడిపోవడం వంటి అనారోగ్య సమస్యలు సంభవిస్తాయని కావున తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బాధ్యతతో ఆల్బెండజోల్ మాత్రలను వేసుకొనే విధంగా సహకరించాలని కోరారు.మాత్రలు మింగని పిల్లలకు ఈనెల 27వ తేదీన మాపప్ డే నిర్వహించి ప్రతి ఒక్కరికి అందించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ,, ఇందిరాల రామకృష్ణ, లలిత ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ అవసరం - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, జూన్ 20,( ప్రజా జ్యోతి ):
విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



సందర్భంగా గురువారం నియోజకవర్గ పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. శరీరంలో నులిపురుగులు నశిస్తే మనుషులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై, క్రీడల పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కేస రవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ప్రారంభం - ఇంచార్జ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నుస్రత్ అలీ



మిర్యాలగూడ, జూన్ 20, ( ప్రజా జ్యోతి ):
మిర్యాలగూడ పట్టణంలోని బీసీ వసతి (హాస్టల్) గృహాల్లో ప్రవేశాలకు సీట్లు ఖాళీగా ఉన్నాయని, దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ మిర్యాలగూడ బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎండి.నుస్రత్ అలీ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహం ( ఏ )లో 60 ఖాళీలు ఉన్నాయని, కళాశాల బాలుర వసతిగృహం ( బి) లో 60 ఖాళీలు, మిర్యాలగూడ ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతిగృహం లో 70 ఖాళీలు, ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహం లో 50 ఖాళీలు, ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం లో 35 ఖాళీలు, ఉన్నాయని ఆయన తెలిపారు. కళాశాల బాలుర, బాలికల వసతి గృహ అడ్మిషన్ల కోసం (బాలుర) ఎండి నుస్రత్ అలీ వసతి గృహ సంక్షేమాధికారి 9959789041, (బాలికల) బి కవిత వసతి గృహ సంక్షేమ అధికారిని 8897840936, సంప్రదించాలని కోరారు. అదేవిధంగా 3వ తరగతి నుండి 10 వ తరగతి వరకు అడ్మిషన్ల కోసం బాలుర హాస్టల్ దరఖాస్తు కోసం ఎస్ లక్ష్మయ్య వసతి గృహ సంక్షేమ అధికారి 9959789041, (బాలిక)లకు ఈ కవిత వసతిగృహ సంక్షేమ అధికారిని 8897840936 నెంబర్లకు సంప్రదించి అడ్మిషన్ల లను పొందాలని నుస్రత్ అలీ కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కోటగిరి హైస్కూల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

– ఎంపీ వల్లేపల్లి సునీత శ్రీనివాసరావు



కోటగిరి, జూన్ 20, ప్రజా జ్యోతి. కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ గొల్లపల్లి సునీత శ్రీనివాసరావు వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు గురువారం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల్లో రక్తహీనత, పోషణ లోపం, చురుకుగా ఉండటానికి, ఈ మాత్రలు ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు ప్రతి ఒక్క విద్యార్థి తప్పకుండా మాత్రను వేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి గోవర్ధన్, సూపర్వైజర్ జ్యోతి, ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశ వర్కర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పనులు పరిశీలించిన ఎంపీడీవో



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 20 : ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ఉద్దేశం అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను కొనసాగుతున్న వాటిని ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. రెంజల్ మండలంలోని నీల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో జరుగుతున్నటువంటి పనులను అభివృద్ధి అధికారిగా ఆయన పనులను పరిశీలించారు. పాఠశాల ప్రారంభం సమర్పిస్తున్న సందర్భంగా పన్నులు మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలని స్థానిక కార్యదర్శి నవీన్ కు సూచించారు. ముఖ్యంగా మరుగుదొడ్లు విద్యుత్ సౌకర్యము తాగునీటి సమస్య లేకుండా పనులను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ప్రధానోపాధ్యాయులు ఈ.శంకర్, ఎన్ఆర్ఈజీఎస్ క్షేత్ర సహాయకుడు, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టీజీ ఎన్పీడీసీఎల్ రూరల్ ఏఈ రవిచంద్ర మృతి



బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 20 :- తెలంగాణ ఎన్పిడిసిఎల్ శాఖ బోధన్ రూరల్ ఏఈ గా విధులు నిర్వహిస్తున్న రవిచంద్ర నిజామాబాద్ నుండి బోధన్ కు వస్తుండగా ఆటోనగర్ వద్ద డివైడర్ కు ఢీ కొట్టినారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రి బోధన్ కు తరలించగా అక్కడి వైద్యులు పరిస్థితిని గమనించి నిజామాబాద్ కు తరలించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఏ ఈ రవిచంద్ర మార్గమధ్యంలోనే చనిపోయినట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసినట్లు ఆయన అన్నారు.

### ఈ నెల 26 న జరిగే కామ్రేడ్
## డివి కృష్ణ 2వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి



బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 20 :-భారతదేశ విప్లవోద్యమ నేత,శ్రామిక వర్గ యోధుడు,ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డి.వి.కృష్ణ స్మారక స్తూపావిష్కరణ,ఈ నెల 26 న నిజామాబాద్ కేంద్రంలోని రేడియో స్టేషన్ ఎదురుగా గల చంద్ర నగర్ లో జరిగే 2వ వర్ధంతి సభలను జయప్రదం చేయగలరని సిపిఐ(ఎం ఎల్) ప్రజా పంథా బోధన్ డివిజన్ నాయకులు మల్లేష్ కరపత్రాలను బోధన్, సాలూర మండలాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ డీవీకే 1969 -70 లలో నక్సల్బరీ, శ్రీకాకుళ ఉద్యమం ప్రభావంతో తను చేస్తున్నా ఉద్యోగానికి రాజీనామా చేసి,ఉద్యమ బాట పట్టారని,1975లో అజ్ఞాతవాసం కూడా చేశారని ఆచరణలో తెలుసుకున్న అనుభవాలతో పని విధానంలో మార్పులు చేసుకుని ఉద్యమంలో ముందుకు పోవాలని ఆ విధంగా ఆచరణ, అనుభవాలు వాటితోనే సిద్ధాంతికరణ చేసి దేశ విప్లవోద్యమానికి ఒక మార్గాన్ని చూపించిన గొప్ప సైదాంతిక మేధావి అని కొనియాడారు. అదేవిధంగా నేల విడిచి సాము చేయరాదని నీటిలో చేపలాగా సమాజంలో ప్రజలతో కలిసే పని చేయాలని దానికోసం కార్మిక సంఘాలు,విద్యార్థి, యువజన,రైతు,మహిళా సంఘాల నిర్మాణాలు చేసి పోరాడాలని చెప్పడమే కాకుండా వాటి నిర్మాణం చేసి,అనేక ఉద్యమాలను చేపట్టి ఎన్నో విజయాలను సాధించారని 2022 - జూన్ 26న మరణించే వరకు దేశ విప్లవోద్యమాల గురించే ఆలోచించారన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్ సహాయ కార్యదర్శి సుల్తాన్, సాయిలు,ఐ ఎఫ్ టి యు నాయకులు ఇర్షత్, పోశెట్టి,శంకర్,గంగాధర్, నాగేష్,లక్ష్మన్న,పరమేశ్వర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్బెండజోల్ మాత్రలు పంపిణీ





మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 20 ఉమ్మడి మండల వ్యాప్తంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మాక్లూర్,కల్లెడ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం కొనసాగింది. కల్లెడ ప్రభుత్వ పాఠశాలలో ఎంపిడిఓ క్రాంతి మరియు మాక్లూర్ కేజీబీవి పాఠశాలలలో మండల వైద్యశాఖ అధికారులు పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ క్రాంతి మాట్లాడుతూ మండలంలోని 0 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలు భోజనం చేశాక అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని కోరారు. మాత్రలు వేసుకోవడం వల్ల కలిగే లాభాలను వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమాలలో వైస్ ఎంపీపీ సుక్కి సుజాత,ఎంపిడిఓ క్రాంతి,మాక్లూర్ వైద్యాధికారి టీ.ప్రకాష్, సిహెచ్ఓ ఆనంద్ కుమార్,ఆరోగ్య విస్తరణ అధికారి ప్రవీణ్,సూపర్వైజర్లు సుధాకర్,దేవపాల,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## విత్తన శుద్ధి పై రైతులకు అవగాహన



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 20 : రెంజల్ మండలంలోని బోర్గం- కందకుర్తి గ్రామాల రైతులకు విత్తన శుద్ధి పై అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. గురువారం క్షేత్రస్థాయిలో రైతులకు విత్తనాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగేందుకై కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. సోయాబీన్ విత్తనాలను ట్రైకోడిమావిడి జీవ శిలీంధ్ర నాశినితో విత్తన శుద్ధి డెమో నిర్వహించినట్లు తెలిపారు. విత్తన శుద్ధితో రైతులకు కలిగే లాభాలపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారులు అజయ్, గోపికృష్ణ, రెండు గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.

## కోటగిరి మండల కేంద్రంలో బ్రహ్మర్స్ గల్లీకి వెళ్లే
# కాలనీలో రోడ్డుకు ఉన్న చుట్టుపక్కల ఖాళీ స్థలాన్ని కబ్జా చేశారు

– కాలనీవాసులు అందరూ ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవడం లేదు

– ఈసారైనా స్పందించండి సార్ అంటూ కాలనీవాసులు వేడుకుంటున్నారు





కోటగిరి, జూన్ 20, ప్రజా జ్యోతి, కోటగిరి మండల కేంద్రంలోని బ్రాహ్మణ్ కల్లీలోకి వెళ్లే దారిలో ఇరువైపులా ఇండ్లవాళ్లు స్థలాన్ని కబ్జా చేసుకుని వివిధ రకాల వస్తువులను పెట్టడం జరుగుతుంది గల్లీలో రామాలయానికి వెళ్లే దారిలోని మెయిన్ రోడ్డు నుంచి లోపలికి వెళ్లాలంటే మలుపు తిరిగే ప్రాంతంలోని చాలా ఇబ్బందులు పడుతున్నారు కాలనీలో డాక్టర్ గాని ఆటో గాని రావాలంటే నాన్న చంటలు పడుతున్న రోడ్డు సైడ్ కబ్జాకు గురైన పరిసరాలను గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించాలన్నారు రోడ్డుపైనే కొన్ని షాపులు చిన్న చిన్న వేసుకుంటున్నా మెయిన్ రోడ్డు నుంచి మలుపు తిరిగే ప్రాంతంలోనే ఈ షాప్ ఉండడంతో రాకపోయే వాళ్లకు కారు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది కాలనీవాసులు గ్రామపంచాయతీలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఏ ఒక్కసారి కూడా వచ్చి చూసిన దాఖలాలు లేవని పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నాం రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్థలం పక్కల ఉన్న వాళ్ళు నా స్థానం నాస్తాలమంటూ ఏదో ఒక సాకుతో రాళ్లు గాని కర్రలు గాని పెట్టి రాకపోయే వాళ్లకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు కాలనీలో ఏదైనా అత్యవసరం ఇబ్బందికరంగా ఉంటే అంబులెన్స్ కూడా రాలేంటి పరిస్థితి ఉంది దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమించుకున్న స్థలాన్ని పరిశు భ్రం చేయించాలని కాలనీవాసులు కోరా మరికొన్ని ఇంటి ముందల చెట్లు పెంచుకొని సీసీ రోడ్డు దాటి పెరుగుతున్నాయి మలుపు ప్రాంతంలో ఇబ్బందికరంగా మారుతున్నాయి రాత్రి వేళలో ప్రమాదాలకు గురవుతున్నారు ఇంటి వారికి చెప్పించేటంచి కటింగ్ అన్న చేయించండి ఏదో పూల మొక్కలను లోపల ఉన్న స్థలంలో పెట్టుకోమని చెప్పాలని గ్రామపంచాయతీకి తెలియజేస్తామన్నారు ఈ ఒక్కటే గల్లీ కాదు అనేక గల్లీలో కూడా సిసి రోడ్డు పక్కల ఆక్రమణకు గురవుతున్నాయి పంచాయతీ సిబ్బంది ఏం చేస్తున్నారు చూసి చూడనట్టుగా వివరిస్తున్నారు కాలనీవాసులు అంటున్నారు సిసి రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించుకున్న స్థలాన్ని ఇరువైపులా ఉన్న ఇండ్ల వారిని పిలిపించి వారికి స్థలం ఎంత ఉంది దాన్ని సర్వే చేయించి ఇంటి పత్రాలను తీసుకురమ్మని గ్రామపంచాయతీ వారు చెప్తే వింటారు అన్ని కాలనీవాసులు కోరారు కాలనీలోకి ఎలాంటి వాహనాలు రావాలన్న నాన్న ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు కోరుతున్నాను ఇప్పటికైనా పంచాయతీ సిబ్బంది అధికారులు పట్టించుకోని కబ్జాకు గురైన స్థలాలను పంచాయతీ సిబ్బంది ఆక్రమించుకొని వారు ఆక్రమించిన స్థలంలో కర్రలు వివిధ రకాల వస్తువులు వేసిన వాటిని తొలగించి ఈ కాలనీ వాసులకే కాదు ఊరు మొత్తం లో కూడా ఇలానే ఉంది దానిని పరిశీలించి పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుచున్నారు లేకపోతే కలెక్టర్కు ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తామని కాలనీవాసులు ఏకముక్తమై వివరించారు ఆ కాలనీకి వెళ్లాలంటే ఎక్కడ దేవస్థానాలు కూడా ఉన్నాయి వచ్చే భక్తులకు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తారో అధికారులు ఏం చేస్తారు వేచి చూద్దాం.

## విత్తనాలు మొలకెత్తలేదని వ్యవసాయ అధికారికి ఫిర్యాదు

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 20 : రెంజల్ మండలంలోని బోర్గం గ్రామానికి చెందిన రైతుల పొలాలలో నారుమళ్ళను వేసేందుకు విత్తనాలను తీసుకొచ్చిన వాటిలో పూర్తిస్థాయిలో మొలకెత్తలేదని రెంజల్ మండలం వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం ఆయన ప్రకటనలు తెలుపుతూ బూర్గం గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు విత్తనాలను కొనుగోలు చేసిన వాటిలో పూర్తిస్థాయిలో మొలకెత్తలేదని, ఐదు శాతమే మొలకెత్తలేదని, తాము కొనుగోలు చేసిన వరి విత్తనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులు కోరారు. తాము బోధన్ మండలంలోని భూలక్ష్మి క్యాంపుకు చెందిన వెంకటేశ్వర ఫెర్టిలైజర్ లో విత్తనాలు కొనుగోలు చేశామని, రైతులను మోసం చేసేందుకే వారు నకిలీ విత్తనాలు విక్రయించారని రైతులు ఫిర్యాదులు పేర్కొన్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. సంబంధించిన బిల్లులను పరిశీలించి బోధన్ మండల ఏ గారికి మరియు డివిజన్ ఏడిఏ గారికి ఫిర్యాదు చేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.

## అంగన్వాడిలో చిన్నారులకు పోషకాహారం అందజేత



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 20 : అంగన్వాడిలోని చిన్నారుల ఎదుగుదల కోసం ప్రభుత్వం పోషకాహారాలను అందించడం జరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి అన్నారు. రెంజల్ మండల కేంద్రంతో పాటు వీరన్న గుట్ట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు పాఠశాలలు మరియు అంగన్వాడి కేంద్రాలు ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ అందిస్తున్నటువంటి పోషక ఆహారాలను చిన్నారులకు అందజేశారు. అంగన్వాడి పరిధిలోని చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకారాలను తోపాటు వారి బరువు ఎదుగుదలకు తోపాటు ఉన్నత చదువుకొరకు విద్యను అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్ర పరిధిలోని గర్భిణీ, బాలింతలకు కూడా పోషకాహారాలను అందించడం జరుగుతుందన్నారు. చిన్నారులు యొక్క బరువు సూచికలను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలని, అంగన్వాడి కేంద్రం చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ ట్రీ గార్డెన్ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సుజాత, చిన్నారుల తల్లులు, గర్భిణ, బాలింత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలి

– ఎంపీడీఓ సంతోష్ కుమార్



భీమ్ గల్ జూన్ 20 ప్రజాజ్యోతి మండలంలోని అన్ని గ్రామాల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టి పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ సంతోష్ కుమార్ తెలిపారు. గురువారం ఎంపీడీఓ కార్యలయం లోపంచాయతీ సెక్రటరీ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలు తొలగింపు,మురికి కాలువల్లో పూడిక తీత పనులు, నీళ్లు నిలిచిన ప్రాంతాల్లో నీటిని తొలగించడం, దోమల నివారణకు ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలాన్నారు. పంచాయతీ సెక్రటరీలు, కారోబార్ ఏడబ్ల్యూటీలు,ఆశ వర్కర్లు,ఏఎన్ఎంలు, మహిళా సంఘాల సభ్యులు ఇంటీ ఇంటికి తిరిగి ఇండ్లలో నిలువ ఉన్న నీటిని తొలగించడం,బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఆంటీ లార్వా స్ప్రే చేయించాలన్నారు. దోమల నివారణకు సాయంత్రం ఫాగింగ్ చేయడం వంటి పనులు చేపట్టాలన్నారు. సమావేశం లో ఎంపీఓ గంగ మోహన్, పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉన్నత పాఠశాల
## (జేసి)లో జాతీయ నులిపురుగుల దినోత్సవం



బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 20 :- జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్ గురువారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల(జేసీ) లో విద్యార్థులకు ట్యాబ్లేటను వేసారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం విద్యార్థుల కోసం ట్యాబ్లెట్లు పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల మందులను విద్యార్థులకు అందజేత



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 20 : నూలి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు మాత్రను అందజేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని నీలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించి చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల లో పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగుల నివారణ ఉంటుందని తప్పకుండా అందరూ వేసుకొని నమిలి మింగాలన్నారు. రెంజల్ మండలంలో 9973కు 9200 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గణేష్ రావు, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు చింతల శ్రావణ్, కరిపే రవీందర్, ప్రధానోపాధ్యాయులు శంకర్, పిహెచ్ఎన్ రాణి, సూపర్వైజర్ మాలాన్ బి, ఏం ఎల్ హెచ్ పి ప్రమోదిత, లక్ష్మీనారాయణ, ఆరోగ్య కార్యకర్తలు చిన్నయ్య, రామకృష్ణ, సరోజ, వసంత, శాంతకుమారి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ
## వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

– ఎన్పిఆర్డి రాష్ట్ర కార్యదర్శి




బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 20 :- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కార్యదర్శి బస్వరాజు పాటిల్ డిమాండ్ చసారు. గురువారం పట్టణంలోని ఉర్దూ ఘర్ లో జరిగిన కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 2.21 శాతం మంది వికలాంగులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. దగణాంకాలు కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఘనంకాల విభాగం విడుదల చేసిన రిపోర్టు ప్రకారం 19 శాతం మంది చూపు లేని వారు,వినికిడి లోపం వారు,8 శాతం మంది బహుళ వైకల్యం కలిగి ఉన్నారని అన్నారు. 76 శాతం మంది గ్రామీణ ప్రాంతంలో 24 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారికి ప్రభుత్వ ప్రభుత్వ సౌకర్యాలు అందడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది వికలాంగులు ఉంటే పెన్షన్స్ మాత్రం కేవలం 5.75 లక్షల మందికే వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాగుల పోస్టులను ప్రకటించి ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. శారీరక వికలాంగుల రోస్టర్ లోపు తగ్గిస్తూ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ సవరించాలని అన్నారు. వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్లో ఉన్న వివాహ ప్రోత్సాహక నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు పర్యవేక్షణ కోసం రాష్ట్ర,జిల్లా, మండల స్థాయిలో కోఆర్డినేటర్ కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. మానసిక ఆంటీజం ఏమో పిలియా సికిల్ సెల్ కండరాల క్షీణత వంటి వైకల్యాలు కలిగిన వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని,రాష్ట్రంలో ఇలాంటివారు ఐదు లక్షల మంది ఉన్నారని వీరికి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుకునే హక్కు లేకుండా పోతుందని అన్నారు. 2009 విద్యాహక్కు చట్టం,2016 ఆర్పి డబ్ల్యూ డి చట్టం మానసిక వైకల్యం కలిగిన వారికి పాఠశాలల్లో అడ్మిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఏ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు యేశాల గంగాధర్, ఎన్ పి ఆర్ డి జిల్లా నాయకులు రాములు, గోపాల్, ఎల్లయ్య, సావిత్రి, బీరప్ప, అమీనాభి ,రాజు, గంగారం, హరిప్రియ, లక్ష్మి సోనీలతో పాటు వివిధ మండలాల వికలాంగులు పాల్గొన్నారు.

# సాంస్కృతి దీక్ష యజ్ఞం



తొగుట జూన్ 20 (ప్రజా జ్యోతి ): తుక్కాపూర్ గ్రామంలో విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో సంస్కృతి దీక్ష యజ్ఞం కార్యక్రమని గురువారం రోజున నిర్వహించారు. ఈ యజ్ఞం లో 27 కుటుంబాలు 105 మంది హిందూ ధర్మం నుండి క్రైస్తవంలో వెళ్ళినవారు తిరిగి హిందూధర్మా ని స్వీకరిం చ డం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా శ్రీ గుమ్మాల సత్యం విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి (భాగ్యనగర్, రాయలసీమ ఆంధ్ర) శ్రీ నరసింహ మూర్తి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు విశ్వహిందూ పరిషత్ , శ్రీ ధనుంజయ తెలంగాణ రాష్ట్ర సామాజిక సమరసత ప్రముఖ్, విశ్వహిందూ పరిషత్, శ్రీ వెంకటేష్ జాదవ్ ధర్మ ప్రసాప్రసార్ తెలంగాణ రాష్ట్ర ప్రముఖ్, శ్రీ గ్యాదరి రాజారాం మెదక్ కార్యదర్శి శ్రీ ప్రభాకర్ రెడ్డి విశ్వహిందూ పరిషత్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సత్యం జి శ్రీ నరసింహమూర్తి విచ్చేశారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ధనుంజయ మాట్లాడుతూ సనాతన ధర్మం లోకి మీరు రావడం చాలా సంతోషం ధర్మరక్షణకు మన ముందుండాలి మన దేశంలో సాక్షాత్తు భగవంతుడు పుట్టి పెరిగిన భూమి ఈ భూమిలో శ్రీరాముడు శ్రీకృష్ణుడు ఒక బ్రహ్మంగారు కంచర్ల గోపన్న ఖమ్మంలో భద్రాది రామ అని నిర్మించాడు ఇలాంటి గొప్ప గొప్ప మహానుభావులు పుట్టిన భూములు మనం పుట్టాం మనం ధర్మాన్ని కాపాడాలని వారి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చిక్కుడు చంద్రం తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లెంగలసాయికుమార్ ముదిరాజ్. పోచబోయిన స్వామి. చిక్కుడు స్వామి. తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్రలు దోహదం

గట్ల మల్యాల వైద్యాధికారి డాక్టర్ అంజలి రెడ్డి



నంగునూరు ప్రజాజ్యోతి : పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెంచేందుకు ఆల్బెండజల్ మాత్రలు ఎంతో దోహదపడతాయని గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అంజలి రెడ్డి అన్నారు. జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం నంగునూరు మండలంలోని గట్ల మల్యాల లో మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో జూనియర్ కళాశాలలో అంగన్వాడి సెంటర్ లో మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు మండలంలో 1 నుంచి 19 సంవత్సరాలు ఉన్న 6696 మంది పిల్లలను గుర్తించడం జరిగిందన్నారు. అందులో 57 42 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 32 51 మంది పిల్లలను గుర్తించగా 26 50 మందికి మాత్రలు పంపిణీ చేశామన్నారు. అలాగే రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 34 45 మందిని 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలను గుర్తించి అందులో 3092 మందికి ఆల్బెండజోల్ టాబ్లెట్లు దగ్గరుండి సిబ్బంది పిల్లలచే మాత్రలు మింగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట హెచ్ఈఓ స్వామి, ఎం ఎల్ హెచ్ పి శివ కిషోర్ రెడ్డి, గట్ల మల్యాల పీహెచ్ఎన్ జయమ్మ, సూపర్వైజర్ పద్మాబాయి, ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## నులిపురుగు నివారణ దినోత్సవం



చిన్నకోడూర్: జూన్ 20 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణంలో నులిపురుగు నివారణ దినోత్సవం .ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ నులి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజల్ మాత్రలు వేయడం జరిగిందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని రాబోయే తరాలకు అందించాలి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులి పురుగును కడుపులోని పెరగకుండా నివారణ కోసం కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 238,550 9 మంది విద్యార్థులు. మండల లోని విద్యార్థులు పదివేల ఒక వంద 76 మంది విద్యార్థులను గుర్తించడం జరిగిందన్నారు తల్లితండ్రులు విద్యార్థులకు సహకరించి పిల్లలను మాత్రలను నులిపురుగు నివారణ మాత్రలు వేయించి ఆరోగ్యానికి కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, మాజీ సర్పంచుల పోరం ఉమేష్ చంద్ర, డాక్టర్ సరిత,ఏఎన్ఎంలు ఆశా వర్కర్, ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలు



తొగుట జూన్20 (ప్రజా జ్యోతి) : తొగుట మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో చందాపూర్ మాజీ సర్పంచ్ బిజెపి సీనియర్ నాయకులు బొడ్డు నర్సింలు జన్మదిన వేడుకలను బిజెపి జిల్లా సీనియర్ నాయకులు బూరెడ్డి విభీషణ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో బిజెపి నాయకులు విభీషణ్ రెడ్డి , ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్ , దాసరి కళ్యాణ్ దాస్, మండల పరమేష్, మల్లు శ్రీకాంత్ రెడ్డి, మాధవ రెడ్డి సుభాష్ రెడ్డి, సిలివేరి నరేష్ గౌడ్, సింధు మహేష్, మాదారం ప్రవీణ్, సిహెచ్ అజయ్, వర్ధ మనోహర్, ఎలిశాల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తుపై చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

చిన్నకోడూర్ జూన్ 20 (ప్రజా జ్యోతి):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి బండి సంజీవులు నెట్ పరీక్ష అవకతకులపై ఎందుకు స్పందించలేదు .అని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రావణ్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండిపడ్డారు. దీనిపై వెంటనే మంత్రి కిషన్ రెడ్డి బండి సంజూ స్పందించాలి నెట్టు పరీక్ష అక్రమాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తము ఉందని భావిస్తున్నమన్నారు వెంటనే నెట్టు పరీక్ష రద్దు చేయాలి కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాలేజీలు స్కూల్లో సీట్లు నువ్వు పెంచడం వలన సీడ్స్ పెరిగినవాని సూచించారు.. తక్షణమే క్యాబినెట్ సమావేశం నిర్వహించిన నెట్టు పై సూచించి విత్ డ్రా కావా లని డిమాండ్ టిఆర్ఎస్ పార్టీ తరపున చేస్తున్నామని అన్నారు. లేనిపక్ష నా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.




# రైతు శ్రేయస్సే మోడీ ప్రభుత్వ ధ్యేయం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : రైతు శ్రేయస్సే కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ధ్యేయమని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన సిద్దిపేటలో మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 14 పంటల కనీస మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడం హర్షనీయం అన్నారు.మద్దతు ధరలు పెంపు వలన రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు.వరి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.117 పెరగడంతో ఖరీఫ్ సీజన్ లో క్వింటాలు వరి ధాన్యాన్ని రూ.2300 కు కొనుగోలు చేస్తారన్నారు.నువ్వులు రూ.632, కందులు రూ.550,మినుములు రూ.450,పత్తి రూ.501 తోపాటు ఇతర పంటలకు మద్దతు ధరలను పెంచారని వివరించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయడం కోసం మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.దేశంలో సరిపడా బియ్యం నిలువలు ఉన్నప్పటికీ ధాన్యానికి మద్దతు ధర పెంచడం గర్వించదగ్గ విషయం అన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా విస్మరిస్తుందని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా సరిపడ విత్తనాలు అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా ఇచ్చిన హామీ మేరకు ఇంతవరకు రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.వరికి బోనస్ రూ.500 ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. ఇకనైనా రుణమాఫీ చేసి బోనస్ ఇవ్వాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ట్రైనీ అధికారులకు ఆయిల్ పామ్‌పై శిక్షణ

-వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి



మర్కూక్ జూన్ 20(ప్రజాజ్యోతి ): తెలంగాణ ప్రభుత్వం చెందిన ఈ మధ్యకాలంలో ఎంపికైన ఉద్యాన అధికారులకు ఆయిల్ పామ్ నర్సరీ సాగు మరియు డ్రిప్పు నిర్వహణపైన అవగాహన కార్యక్రమం మర్కుక్ గ్రామంలోని జీవన్ రెడ్డి పొలం లోపల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సువర్ణ మాట్లాడుతూ రైతులు ఆరు గాలం శ్రమించి ఆదాయం కోసం ఆరు నెలలైనా వేచి చూడాలి. కొన్నిసార్లు పంట చేతికందే సమయంలో అకాల వర్షాలు కురిసి రైతాంగం నష్టపోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి నెలా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయితే.. ఆ రైతుకు కలిగే సంతోషమే వేరు. ఇప్పుడు ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో ఆశించిన ఆదాయం చేతికి వస్తోంది అని తెలిజేశారు. మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రిప్ ద్వారా నీటితో పాటు ఎరువులను ఎలా వాడాలో తెలియజేశారు. ఎరువుల వినియోగం సామర్థ్యం 90 నుండి 95 శాతం ఉంటుంది అని తెలీజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారి శంకర్ , ఉద్యాన అధికారి సౌమ్య , విస్తరణ అధికారులు రజినీ కాంత్, విష్ణు వర్ధన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపుతున్నారు




సిపిఐ ఎంఎల్ ( చంద్ర పుల్లారెడ్డి ) పార్టీ సెక్రెటరీ మల్లేపల్లి ప్రభాకర్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : దండకారణ్యంలో ఉన్న అపారమైన ఖనిజ సంపద, నిధి నిక్షేపాలను దోచుకెల్లెందుకే, అడవికి, ఆదివాసులకు అండగా ఉన్న మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ కగార్ పేరుతో వందల మంది మావోయిస్టులను కాల్చి చంపుతున్నారని సిపిఐ ఎంఎల్ (చంద్ర పుల్లారెడ్డి ) పార్టీ సెక్రెటరీ మల్లేపల్లి ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణాలు వదిలిన కామ్రేడ్ ఎం వి ప్రసాద్, కామ్రేడ్ వసంతక్క, కామ్రేడ్ రాధక్క ల వర్థంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ ఎంపీ ప్రసాద్ వసంతక్క ల ఎదుగుదలను సహించలేని జనశక్తి నాయకుడు కూర రాజన్న నిరాయుదులైన వారిని ఎందుకు చంపాల్సి వచ్చిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఆపరేషన్ కాగార్ కు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దేశంలో ఉన్న అనేక వన సంపదలను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. మరోపక్క ఆర్ఎస్ఎస్, విహెచ్ పి, బిజెపి శ్రేణులు ఆదివాసీ, మైనారిటీ, క్రిస్టియన్ల పై దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. దళారీ, దోపిడీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా జీవించే హక్కుల కోసం విశాల, విప్లవ ఐక్య ఉద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంపంగి పద్మక్క, లెనిన్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మరో రెండు పీజీ కోర్సులు మంజూరు

- ✻ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సు ప్రారంభం
- ✻ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి: సిద్దిపేట నియోజకవర్గం లోని ప్రభుత్వ ఆటానమస్ డిగ్రీ కళాశాల లో మరో రెండు పీజీ కోర్స్ లు, మిట్టపల్లి వద్ద ఉన్న మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల లో ఒక పీజీ కోర్సు ప్రారంభం అయినట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గురువారం తెలిపారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట ప్రభుత్వ ఆటానమస్ డిగ్రీ కళాశాల లో ఇప్పటికే 10 కోర్సు లతో పీజీ తరగతులు నడుస్తున్నాయి కొత్తగా మరో రెండు కోర్సు లు ఎమ్మెస్సి మైక్రో బయాలాజీ, ఎమ్మెస్సి కంప్యూటర్స్ 60 సిట్ల చొప్పున ఈ సంవత్సరం నుండి ప్రారంభం కానుందని తెలిపారు. అదేవిదంగా మిట్టపల్లి ప్రాంతం లో నడుస్తున్న మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల పీజీ కళాశాల గా అప్గ్రేడ్ తో ఒక పీజీ కోర్సు మంజూరు అయింది. ఎమ్మెస్సి ఫిజిక్స్ కోర్స్ ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభం కానుందని చెప్పారు. ఇలాంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతి యువకులని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. సిద్దిపేట నియోజకవర్గం విద్యాలయాల నిలయం విరాజిల్లుతుంది. రెండు మెడికల్ కాలేజ్ లు, 4 పాలిటెక్నిక్ కళాశాలలు, డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల, నర్సింగ్ కళాశాల,ఫార్మసీ కళాశాల, అగ్రికల్చర్ కళాశాల, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేంద్రియ విద్యాలయం ఇలా ఎన్నో విద్యాలయాలకు నిలయం గా సిద్దిపేట ఆదర్శం గా నిలుస్తుందన్నారు. సిద్దిపేట యువతి యువకులు, విద్యార్థుల కు మంచి చదువు అందిచాల్లన్నదే నా తపన వారిని విశ్వ విజేతలు గా తీర్చిదిద్దాలన్నదే నా లక్ష్యం అని అన్నారు.డిగ్రీ కళాశాల లో రూ.2 కోట్ల 50 లక్షలతో నిర్మించే 12 అదనపు తరగతుల గదుల నిర్మాణం వెంటనే చేపట్టాలని సంబందిత అధికారులను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశించారు.పనుల జాప్యం పై ఇటీవల నిర్వహించిన సమీక్ష లో అధికారుల పై హరీష్ రావు అగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే పనులు ప్రారంభించాలని కొరారు.సిద్దిపేట నియోజకవర్గం విద్యారంగం లో మరింత పురోభివృద్ధి సాధించేలా అటు విద్యా శాఖ, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అందరి సమిష్టి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.



## నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : పిల్లలలో రక్తహీనత నివారించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేయడానికి నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం అవసరమని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని కొండపాక మండల వైద్య అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలను అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటి భవిష్యత్తు తరాలకు రక్తహీనత లేని పిల్లలను తయారు చేసేందుకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి పిల్లవాడు ఆల్ బెండర్ జోన్ టాబ్లెట్ తినడం వల్ల రక్తహీనత సమస్య నుండి బయటపడి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి పిల్లవాడికి టాబ్లెట్లు చేరేలా వైద్య శాఖ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం చొరవ తీసుకోవాలన్నారు. కొండపాక ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల ర్యాంకులను క్రమశిక్షణను చూసి ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపాల్ గారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా వైద్య బృందం అధికారులు, మండలం ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు, పంచాయతీ కార్యదర్శి స్వప్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రెండవ సారి ఎన్నికైన కూతురు రాజిరెడ్డి



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్( ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రెండవ సారి కూతురు రాజి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 19, 20 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగిన టి యూడబ్ల్యూజే తృతీయ మహాసభలలో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడ దశాబ్దాల కాలంగా కూతురు రాజిరెడ్డి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్నారు. రాజిరెడ్డి ఎంపికపట్ల ఆ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కలకుంట్ల రంగాచారి,పైడిపల్లి అరుణ్ కుమార్, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు నన్నె అజయ్ కుమార్, సంఘం నాయకులు చిటుకుల మైసారెడ్డి, ఆకుల పాండు, సంజీవ రెడ్డి, రంధాం పల్లి శ్రీనివాస్ గౌడ్ లు హర్షం వ్యక్తం చేశారు. కాగా తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం



రాయపోల్ / దౌల్తాబాద్ జూన్ 20 (ప్రజా జ్యోతి): జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి వ్యాధి నిర్మూలనకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా అధికారులు డిపిఎంవో కృపాల దేవి, దౌల్తాబాద్ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. గురువారం రాయపోల్, దౌల్తాబాద్ మండలాలో నులి పురుగుల నివారణకు విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు వాడటం వలన బాలబాలికలు రక్తహీనత, కడుపునొప్పి నుంచి కాపాడగలుగుతామని, అలాగే వారి ఎదుగుదలకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు నిత్యం తీసుకునే ఆహారంలో సగభాగం ఈ నులిపురుగుల తీసుకుంటాయని, వాటి ద్వారా పిల్లలు అస్వస్థతకు గురవుతారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, మనమందరం ఆరోగ్యంగా ఉంటే ఏ పనైనా చేయగలమన్నారు. విద్యార్థులు అందరూ తప్పనిసరిగా మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ డిపిహెచ్ఎన్ఓ మాణిక్యం, వడ్డేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు వేణు,విద్యాసాగర్, సురేఖ, జీనత్ , ఏఎన్ఎం చంద్రకళ ,ఆశా కార్యకర్తలు రేణుక , తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా స్కూల్లో హెడ్ కుక్కు పోస్టు కోసం దరఖాస్తులు చేసుకోవాలి

రాయపోల్ జూన్ 20 ప్రజా జ్యోతి: రాయపోల్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో హెడ్ కుక్ పోస్టు ఖాళీగా ఉన్నది. అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోగలరని మండల విద్యాశాఖ అధికారి నర్సమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయపోల్ కేజీబీవీ పాఠశాల హెడ్ కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవడానికి తాత్కాలిక ప్రతిపాదికన పనిచేసేందుకు స్థానికులైన మహిళలు ఏడవ తరగతి చదివిన వారై, 300 మందికి వంట చేయగల సామర్థ్యం గల అనుభవం కలిగిన వారు అర్హులని తెలిపారు. ఈ పోస్టుగాను రాయపోల్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో ఈ నెల 21 తేదీ నుండి 25 వ తేదీలోపు ఉదయం 10:00 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు పాస్ ఫోటో ,ఆధార్ కార్డ్ మరియు అనుభవం గల ధ్రువీకరణ పత్రాలు జతపరిచి కేజీబీవీ పాఠశాల యందు దరఖాస్తు చేసుకోగలరని పేర్కొన్నారు.

## ప్రయాణానికి ఆటంకంగా మర్రిచెట్టు

బొమ్మరాస్పెట్ జూన్ 20(ప్రజా జ్యోతి): బొమ్మస్ పెట్ మండలం లోని బుర్రి తండా గ్రామపంచాయతీ లోని పుల్యానాయక్ తండా నుండి





కాకర్లగండి తండా కు వెళ్ళే బి. టీ రోడ్డు లో దీప్లా నాయక్ తండా సమీపంలో మర్రిచెట్టు, ఉండడంతో అక్కడే మలుపు ఉండడం చేత, అటునుండి వచ్చే వాహన దారులకు, ఇటునుండి వచ్చే వాహనదారులకు కనిపించక, ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, శంకర్ నాయక్, రమేష్ పెర్గొన్నారు. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీనియర్ జర్నలిస్ట్ రాజు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

పరిగి, జూన్ 20 : (ప్రజా జ్యోతి)
వికారాబాద్ జిల్లా పరిగి టౌన్ నమస్తే తెలంగాణ సీనియర్ జర్నలిస్ట్ బొంపల్లి రాజు (47) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రాజు



కుటుంబానికి అండగా నిలబడుతూ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి 45 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎంపీపీ కరణం అరవింద రావు, జడ్పీటిసి హరిప్రియ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ ద్వారా అందించారు.
పరిగి మండల పరిధిలోని ఖుదావన్ పూర్ గ్రామానికి చెందిన రాజు గత 25 ఏళ్ళుగా వివిధ దిన పత్రికల్లో పని చేశారు. ప్రస్తుతం నమస్తే తెలంగాణ దిన పత్రికలో టౌన్ రిపోర్టర్ పని చేసేవారు. గత కొంత కాలంగా అనారోగ్యానికి గురైన రాజు నిమ్స్ లో చికిత్స పొందుతూ ఈ నెల 11 రాత్రి మృతి చెందారు.

## నులి పురుగులను నివారిద్దాం.. చిన్నారులను కాపాడుకుందాం.

**కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్**
**బండ్లగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులి పురుగుల దినోత్సవం.**

దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రజాజ్యోతి జూన్ 20:
నులి పురుగులను నివారిద్దాం.. చిన్నారులను కాపాడుకుందాం అంటూ పిలుపునిచ్చారు దమ్మాయిగూడ మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ కొత్త



సురేఖ భాస్కర్ గౌడ్. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌన్సిలర్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల గురించి అవగాహన కల్పించి, అనంతరం ఆల్బెండజోన్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషి జీర్ణాశయ గోడలను అంటుకొని నూలి పురుగులు కుంకి పురుగులు ఎలుక పాములు పరాన్న జీవులు ఉంటాయి అని తెలిపారు. మనిషి భుజించిన ఆహారాన్ని ఈ పనుల జీవులు తిని ముఖ్యంగా విద్యార్థులను శారీరకంగా ఎదగకుండా అనారోగ్య%శీ% కలుగ చేస్తాయి, నూలి పురుగుల నిర్మూలనకు 400 ఎంజి మాత్రలను వేసుకోవడం ద్వారా నులిపురుగులను నిర్మూలించవచ్చని సురేఖ అన్నారు. ఆరు నెలలకు ఒకసారి మాత్రలు వేసుకుంటే జీర్ణాశయంలో ఏమైనా నులి పురుగులు ఉంటే చనిపోతాయని మాత్రలు వేసుకోవడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని విద్యార్థులు శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం మంగ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 14 పంటలకు పెరిగిన మద్దతు ధర

**వరి ధాన్యం ధర పెంపు పై ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు**
**రాష్ట్ర ఎంపీపీ అధ్యక్షుడు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి**

ఘట్‌కేసర్ మండల ప్రజా జ్యోతి జూన్ 20:
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీపీ అధ్యక్షుడు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



రైతులకు వరి ధాన్యంపై మద్దతు ధర 2300 తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 65 సంవత్సరాలు పరిపాలనలో 1200 ఉన్న ధరను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2300 రూపాయలు పెంచారని తెలియజేశారు. దేశంలోని రైతులకు నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు కేంద్రం ప్రభుత్వం కనీస మద్దతు ధరలు పెంచిందన్నారు. వరికి 117 రూపాయలను పెంచిందని మద్దతు ధర పెంపుతో క్వింటాల్ ధాన్యం ధర 2,300 రూపాయలకు చేరింది. వరితో పాటు పత్తి, రాగి, మొక్క జొన్న, జొన్నపంటలకు మద్దతు ధరని పెంచినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారని తెలియజేశారు.

# విద్యా బోధనలో మార్పులు రావాలి

-కళాశాల ప్రాంగణం నిర్మాణానికి కృషి
-చదువుకున్న ప్రతి విద్యార్థి ప్రయోజకులవాలి
-వెయ్యి కోట్ల నిధులతో ప్రభుత్వం బడులు బాగు చేస్తాం
-విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించాలి
-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూర్ జూన్ 20 ప్రజా జ్యోతి :
ప్రభుత్వ పాఠశాలల్లో బోధన విషయంలో మార్పులు వస్తేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు. ఎంతోమంది గ్రామీణ పేదలు కార్పొరేట్ విద్యా సంస్థలకు పంపించలేక ప్రభుత్వ బడులకు పంపిస్తున్న తల్లిదండ్రుల ఆశయం నెరవేర్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. గురువారం నాడు తాండూరు ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో నిర్మించిన నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు కోట్లతో నిర్మించిన ప్రభుత్వ భవనాన్ని అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. విశాలమైన తరగతి గదులు పార్టీ పుస్తకాలు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన విధానంతో మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. అలాగే కళాశాల ప్రాంగణానికి ప్రహరీ నిర్మాణం కోసం కృషి చేస్తానని చెప్పారు.
ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థి ప్రయోజకులవ్వాలని అలాంటి క్రమశిక్షణతో కూడిన విద్య బోధన ప్రభుత్వ పాఠశాలలో అందించేందుకు ప్రభుత్వం వెయ్యికోట్ల రూపాయలతో ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో



మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, కౌన్సిలర్ విజయ దేవి, పెద్దేముల్ జడ్పీటీసి ధారాసింగ్, మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్, కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## నులిపురుగుల మాత్రలతో అనారోగ్య సమస్యలు దూరం

-నులిపురుగుల మాత్రలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనవరెడ్డి

తాండూర్ జూన్ 20 ప్రజా జ్యోతి:
జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జిజెసి)విద్యార్థులకు



నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు లోపు వారందరికీ కూడ వైద్యుల సలహా మేరకు ఈ మాత్రలు పంపిణీ చేయాల్సి ఉందని చెప్పారు. ముఖ్యంగా నులిపురుగుల(కడుపులో నట్టలు) బారిన పడితే చిన్నపిల్లల్లో ఆకలి మందగించడం,బలహీనతగా కావడం వంటి సమస్యలు తలెత్తకుండా ఉండటం కోసమే ప్రతి ఏటా నులిపురుగుల మాత్రలు వాడాలని వైద్యులు సూచిస్తున్నారని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చెప్పారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్బెండజోల్ మెడిసిన్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా నులి పురుగుల నిర్మూలనకై మెడిసిన్ పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు,పిల్లల ఎదుగుదల కు ఈ మెడిసిన్ ఉపయోగపడుతుందన్నారు. నులిపురుగులు పిల్లల కడుపు లో ఉంటే పిల్లలు బలహీనంగా తయారవుతారని పిల్లలందరికీ కూడ ఆల్బెండజోల్ టాబ్లెట్ వేసేటట్లు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న,మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిర్మిస్తాం

2.75 కోట్లు తో శంకుస్థాపన చేసిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

పెద్దేముల్ మండలం (ప్రజా జ్యోతి)జూన్ 20:
.కార్పొరేట్ పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిర్మిస్తాం మని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తెలిపారు



గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని గొట్లపల్లి మోడల్ స్కూల్ లో సైన్స్ ల్యాబ్ కు రూ.18 లక్షల.పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 27 లక్షల వ్యయంతో అలాగే మారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 2.30 కోట్ల వ్యయంతో అదనపు తరగతి గదులుల్యాబ్.టాయిలెట్. నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తాండూర్ శాసనసభ్యులు బియ్యాన్ని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మౌలిక వసతులతో నిర్మించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక తో ముందుకు సాగుతున్నాడు అని అన్నారు మొదటి విడతలో తాండూర్ నియోజకవర్గానికి దాదాపు నాలుగు కోట్లతో మంజూరు అయ్యాయని తెలిపారు దీంట్లో భాగంగా పెద్దేముల్ మండలానికి 2.75 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు.మునుముందు కూడా విద్యార్థులకు చదువుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఉండకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు అనంతరం విద్యార్థులకు



విద్యార్థినిలకు నోటు బుక్కులతోపాటు ఏకరూప దుస్తులు( స్కూల్ డ్రెస్)పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పెద్దేముల్ జడ్పిటిసి దారాసింగ్. కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య. వైస్ చైర్మన్.సాయిని నారాయణ రెడ్డి.డీఎల్ డిఏ మాజీ చైర్మన్ గాజీపూర్ నారాయణరెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు కొండాపురం గోపాల్.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్.మండల కో ఆప్షన్ నెంబర్ గాజీపూర్ నసీర్. టిపిసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ రియాజ్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్ల ఎల్లారెడ్డి.ఉప్పరి మల్లేశం.కొమ్ము గోపాల్ రెడ్డి.మైపాల్ రెడ్డి.జితేందర్ రెడ్డి.విద్యాసాగర్. కోహిర్ రవి. గోపాలకృష్ణ. డివై నర్సిములు . లంక నర్సిములు . డివై చిన్న నర్సిములు రాము నాయక్.అలాగే వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్ర వేయించాలి

- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 20(ప్రజా జ్యోతి):
ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటుకు ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్ర వేయించాలని



తెలంగాణా రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారము సంగం లక్ష్మి బాయి బాలికల ఉన్నత పాటశాల నందు ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్క రించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ర ప్రభుత్వం విద్యా, ఆరోగ్యం పై ఎక్కువ ప్రాదాన్యత ఇస్తుందని , ప్రవేట్ స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వపాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులు చదువులో నైపుణ్యత, క్రీడలలో ప్రతిభను చాటాలన్నారు,బాలికలు ఆరోగ్యం విషయంలో జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. బాలికల రక్షణ కోసం కంపొండ్ వాల్ నిర్మాణం, స్కూల్ నందు మౌలిక సదుపాయాలు కలిపించి , హాస్పిటల్స్ ఏర్పాటు చేసి వికారాబాద్ జిల్లా ను అభివృద్ధి పథంలో ఉండేలా చేస్తామన్నారు. విద్యార్థులు అందరు విద్యలో ముందుండాలని , ఫుడ్ విషయం లో ఏవైనా సమస్యలు ఏర్పడితే అధికారుల దృష్టికి తెవాలన్నారు. నులి పురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించుకోవాలని అన్నారు. సంవత్సరం లో రెండుమార్లు ఈ మాత్రలు వేస్తారని, జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనారిటీ హాస్టల్ లలో, గురుకులాలు, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. గురువారం మిస్సయిన వారికి తిరిగి 27వ తేదీన కచ్చితంగా మాత్రలు వేయించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు అందరు బాగా చదువుకొని రాజకీయంగా, అధికారిగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్పీచ్ ఇవ్వగా ఉపాధ్యాయులను , పిల్లలను అభినందించారు. మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, చదువుతో పాటు చేతులు శుభ్రపరుచుకోవడం ,పరిసరాల పరిశుభ్రత పాటించాలని, బాలికలు అందరు మాత్రలు వేసుకొని ఆరోగ్యంగా ఉండాలని, లక్ష్యం తో బాగా చదివి ముందుకెళ్ళాలని అన్నారు. అధికారులు ఈ సందర్భంగా జాతీయ నులి పురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలను సభాపతి తో కలిసి విద్యార్థులకు వేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, ప్రిన్సిపాల్ రమణమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్తులు ప్రజా ప్రతి నిధులు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**తెలంగాణ లో విద్యా శాఖ మంత్రి ఎక్కడ...?**

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు మేడ్చల్ జిల్లా కన్వీనర్ రేగోడ్ నగేష్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా జ్యోతి జూన్ 20:
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ రేగోడ్ నగేష్ గురువారం విలేఖరుల సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కన్వీనర్ రెగోడ్ నగేష్ మాట్లాడుతూ పాఠశాలలు మొదలై ఈ రోజు వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థలకు పుస్తకాలు, యూనిఫామ్ అందింది లేదు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు పూర్తవుతున్న ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించాకపోవడంపై తీవ్ర అసంతృతిని వ్యక్తంచేస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లల్లో ఫీజు పేరిట స్టేషనరి పేరిట విద్యార్థుల యొక్క తల్లితండ్రుల రక్తాన్ని తాగుతున్న ఈ ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి అని, ఫీజు నియంత్రణ చటం అమ్మలోకి రావాలి అన్ని మేడ్చల్ జిల్లా కన్వీనర్ రెగోడ్ నగేష్ డిమాండ్ చేసారు. ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి అని అన్నారు. నిభందనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ గుర్తింపు, నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి అని, వెంటనే డి ఎం ఓ, ఎం ఇ ఓ అధికారులను నియమించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్నభోజనంలో జరుగుతున్న అవకతవకల పైన విచారణ జరిపి, నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలి మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. మెగా డీఎస్సీ ద్వారా 24 వెయిలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, స్వావెంజర్లను నియమించాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యసమితి సభ్యురాలు మనీషా, మేడ్చల్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ భార్గవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులిపురుగులు చాలా ప్రమాదకరం

**నందిగామ మండల ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్**
**నందిగామలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందుల పంపిణి**

నందిగామ, జూన్ 20(ప్రజాజ్యోతి):
నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటితో రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయనినందిగామ మండల ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ అన్నారు. గురువారం నందిగామ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చిన్నారి




విద్యార్థిని విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా నులి పురుగుల నివారణ మందులు వేశారు. స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులతో పాటు ఆమె ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నులిపురుగులు ఎంతో ప్రమాదకరమని బాలబాలికలు తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునన్నారు. నులిపురు గుల నియంత్రణ చాలా కీలకమైన అంశమని, దీని పట్ల ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి కేటాయించిన విధులను సమన్వయంతో కట్టుదిట్టంగా నిర్వహించి 1 నుంచి 19 సంవత్సరాల వయస్సులో గల పిల్లలందరికీ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మందులు అందించాలన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్క రించుకొని మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## తాన్సేన్‌ను ప్రారంభించిన ఓహ్రీస్ గ్రూప్

మొఘల్ వైభవాన్ని ఈ రెస్టారెంట్ మిళితం చేసింది

శేరిలింగంపల్లి:జూన్ 20 (ప్రజాజ్యోతి):
ఐదు దశాబ్దాల కలినరీ వారసత్వంతో,ఆహార ప్రియులకు విభిన్న రుచులను అందిస్తూ అలరిస్తోన్న ఓహ్రీస్ గ్రూప్,మొఘల్ శకం యొక్క వైభవాన్ని వాయువ్య ప్రాంతపు అద్భుతమైన పాకశాస్త్ర వారసత్వంతో మిళితం చేసి తాన్సేన్ రెస్టారెంట్ ను ప్రారంభించినట్లు వెల్లడించింది.ఈ రెస్టారెంట్ ప్రముఖ సంగీత విద్వాంసుడు తాన్సేన్ నుండి ప్రేరణ పొందింది,అతని అసాధారణమైన స్వరకల్పనలు మరియు వినూత్న స్ఫూర్తి ఒక యుగపు సారాన్ని వైభవాన్ని భారతీయ శాస్త్రీయ సంగీతంపై చెరగని ముద్ర వేసింది. తాన్సేన్ యొక్క సంగీతం తాత్కాలిక,భౌగోళిక పరిమితులను ఎలా అధిగమించిందో అదే విధంగా,ఈ రెస్టారెంట్ అతని వారసత్వాన్ని గౌరవిస్తుంది,సంప్రదాయాన్ని, అత్యున్నత పాక శాస్త్ర నైపుణ్యంతో సజావుగా మిళితం చేస్తూ అతని సృజనాత్మకత,శుద్ధీకరణ స్ఫూర్తిని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఓహ్రీస్ గ్రూప్ యజమాని అమర్ ఓహ్రి మాట్లాడుతూ.. తాన్సేన్ వద్ద,మొఘల్ శకంలోని వైభవం,వాయువ్య సరిహద్దు లోని గొప్ప వంటల వారసత్వాన్ని కలిసే ప్రపంచంలో మేము మిమ్మల్ని తీసుకువెళ్లనున్నాము. మేము లెజండరీ సంగీతకారుడు తాన్సేన్ నుండి ప్రేరణ పొందాము.ఇక్కడ, మొఘల్ శకం యొక్క గొప్ప కలినరీ సంప్రదాయాలు సమకాలీన భోజనాలతో సజావుగా మిళితం చేయబడ్డాయి,దీని ఫలితంగా చరిత్ర, సృజనాత్మకత, గ్యాస్ట్రోనమీ యొక్క స్వచ్ఛమైన ఆనందాన్ని పొందుపరిచే రుచుల వేడుక జరుగుతుంది. సంప్రదాయం, ఆవిష్కరణల కలయికకు తాన్సేన్ ప్రాతినిధ్యం వహిస్తుంది,అభిరుచుల మొజాయిక్‌ను సృష్టించి,జిహ్వా అభిరుచి ఉత్తేజపరిచి,మనతో కలిసి భోజనం చేసే వారందరిపై శాశ్వతమైన ముద్ర వేస్తుంది.గొప్ప అనుభవాలు,చిరునవ్వుతో కూడిన ముఖాలతో మా అతిథులకు సేవను కొనసాగించాలని మేము ఆశిస్తున్నాము అని అన్నారు.



# నట్టల నివారణకు ఆల్బం డోజ్ నులిపురుగులు మాత్రలు

- మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు



**సుల్తానాబాద్ జూన్ 20 (ప్రజా జ్యోతి)** నట్టల నివారణకు 02 నుండి 19 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఆల్బెండోజ్ (నులిపురుగులు ) మాత్రలు తప్పనిసరిగా వేయించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాయమల్లు అన్నారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాలలో వైద్య సిబ్బంది ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల పొట్టలో నులిపురుగులు చేరితే రక్తహీనత పోషకాల ఆకలి మందగించడం కడుపునొప్పి వికారం వాంతులు విరోచనాలు బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వీటికి నివారణగా వైద్యుల సూచనల మేరకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కట్ల వేణుమాధవ్ వైద్య సిబ్బంది డాక్టర్లు సింధుజ శ్రీజ ఉదయ జూనియర్ కళాశాల లెక్చరర్లు రత్నాకర్ మెహరాజ్ ఏఎన్ఎంలు శారద రమ సరస్వతి ఆశ వర్కర్లు కళాశాల సిబ్బంది విద్యార్థులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణలో జూన్ 25న తెలంగాణ

# ఇంటర్ అడ్వాన్సడు సప్లిమెంటరీ ఫలితాలు

**శంకరపట్నం, జూన్ 20 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు జూన్,25న విడుదల కానున్నాయి. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఫస్టియర్ ఇంప్రూవ్‌మెంట్ కోసం రాసిన వారు దాదాపు 4.5 లక్షల మంది ఉన్నారు. వీరంతా కూడా ఫలితాలను బట్టి ఇంజినీరింగ్ లేదా డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఫలితాలు ఎప్పుడు వస్తాయా..? అని ఎదురుచూస్తున్నారు.గత పరీక్షల మూల్యాంకనంలో తప్పులు జరిగిన నేపథ్యంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. డీకోడింగ్, ఆన్‌లైన్‌లో మార్కుల ఎంట్రీ పూర్తైంది. ఏవైనా అనివార్య పరిస్థితులు ఏర్పడితే జూన్ నెల 26 లేదా 27న విడుదల చేస్తారు. తెలంగాణలో ఇంటర్ విద్యార్థులు,మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఈ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఫలితాలు ఇలా చూసుకోండి ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ అడ్వాన్సుప్లిమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులు https://tsbie.cgg.gov.in% వెబ్ సైట్ లోకి వెళ్లాలి. ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ సప్లిమెంటరీ మే/జూన్ - 2024 ఫలితాలు అనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఇంటర్ విద్యార్థులు ఏ ఇయర్ పరీక్ష రాశారో అక్కడ లింక్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి%ొ% మీ హాల్ టికెట్ నెంబర్ తో పాటు పుట్టిన తేదీ వివరాలను ఎంట్రీ చేయాలి. సబ్మిట్ బటన్ పై నొక్కితే ఫలితాలు డిస్ ప్లే అవుతాయి.ప్రింట్ ఆప్షన్ పై నొక్కి ఫలితాల కాపీని పొందవచ్చు.ఫలితాలు ఇలా చూసుకోండి సబ్మిట్ బటన్ పై నొక్కితే ఫలితాలు డిస్ ప్లే అవుతాయి. ప్రింట్ ఆప్షన్ పై నొక్కి ఫలితాల కాపీని పొందవచ్చు.

# కేంద్రమంత్రి బండి సంజయ్‌ని కలిసిన బీజేపీ నాయకులు



**సుల్తానాబాద్ జూన్ 20 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూం సహాయమంత్రి బండి సంజయ్ కేంద్ర హెూం సహాయమంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా కరీంనగర్ వచ్చిన సందర్భముగా మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించి, శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ఎంసి వనజా, పట్టణ ప్రధాన కార్యదర్శి గజభింకర్ పవన్, పార్లమెంట్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గుడ్ల వెంకటేష్, ఛత్రపతి శివాజీ అధ్యక్షులు ఎంగందుల సతీష్, బిజెపి సీనియర్ నాయకులు చిట్ట వేని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో తిమ్మాపూర్ మండలంలో పర్యటిస్తా

- యోగాలో కార్యకర్తలందరూ పాల్గొనాలి
- తిమ్మాపూర్ బీజేపీ శ్రేణులతో కేంద్ర మంత్రి బండి సంజయ్



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత వివిధ మండలాల పర్యటన సందర్బంగా ముందుగా తిమ్మాపూర్ మండలంలో పర్యటిస్తానని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ శ్రేణులతో పేర్కొన్నట్లు పార్టీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు.కేంద్ర మంత్రి గా మొదటిసారి కరీంనగర్ వచ్చిన ఆయనను తిమ్మాపూర్ మండల బీజేపీ కార్యకర్తలు గురువారం ఆయన నివాసంలో కలిసారు.పూల బొకే అందించి,శాలువాతో సన్మానం చేసారు.వివిధ కార్యక్రమాలలో బిజీ గా ఉన్నందున మండలాల వారిగా కార్యకర్తలతో కలవలేకపోతున్నానని పేర్కొనట్లు అధ్యక్షులు తెలిపారు.యోగా తో భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు కార్యకర్తలు, ప్రజలతో కలిసి యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే ప్రజలెదుర్కొంకొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు వారికి అందుబాటులో ఉండాలని సూచించినట్లు తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నట్లు తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, మండల కార్యదర్శి మాడిశెట్టి వెంకటేశం, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,తొర్తి సంతోష్,కిసాన్ మోర్చా అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతం వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జాడి రవళి,వివిధ గ్రామాల బూత్ కమిటీ అధ్యక్షులు చింతల సంపత్ రెడ్డి,వెలుగు మధు,రేగూరి సుగుణాకర్, సింగిరెడ్డి పవన్ సాయిరెడ్డి, పాటకుల చొక్కయ్య, మామిడి రాజు,ఆరెల్లి అన్వేష్,మాడిశెట్టి సత్యనారాయణ,గట్టు రాజు, మహేష్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని

# మర్యాద పూర్వకంగా కలిసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు

- పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మేయర్
- నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకారం అందించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కోరిన మేయర్

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**కరీంనగర్ నగరపాలక సంస్థ కార్పోరేటర్ గా పని చేసి... రెండు సార్లు ఎంపీగా ఎన్నికై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి పదవిలో మొదటి సారి నగరానికి వచ్చిన బండి సంజయ్ కుమార్ ను నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం రోజు నగరంలోని మహాశక్తి దేవాలయం వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. కేంద్ర కేబినెట్ లో హెూం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ తో నగరపాలక సంస్థ కు చెందిన స్మార్ట్ సిటీ తో పాటు ఇతర అభివృద్ధి అంశాల పై చర్చించారు. అనంతరం మహాశక్తి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకొని పత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... నగరపాలక సంస్థ లో సహచర కార్పోరేటర్ గా పనిచేసి... రెండు సార్లు కరీంనగర్ ఎంపీగా ఎన్నికై కేంద్ర కేబినెట్ లో బండి సంజయ్ కేంద్ర మంత్రి కావాడం నగర ప్రజలకు గర్వకారణం అన్నారు. కేంద్ర కేబినెట్ మంత్రిగా పదవి భాద్యలు తీస్కోని... మొదటి సారిగా కరీంనగర్ నగరానికి వచ్చిన బండి సంజయ్ గారిని ఈ రోజు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. కరీంనగర్ నగరంలోని స్మార్ట్ సిటీ తో పాటు నగరపాలక సంస్థ ఇతర అభివృద్ధి కార్యక్రమాల పై సంజయ్ గారితో చర్చించామని తెలిపారు. నగరాన్ని ఇంకా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి సహకారం అందించాలని కోరినట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జితేంధర్, బండ సుమ రమణారెడ్డి, కాసర్ల ఆనంద్ మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## మేయర్ సునీల్ రావు పై ధ్వజ

# మెత్తిన జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గారిపై కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు నగరంలోని ప్రెస్ భవన్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ నగర మేయర్ అభద్రత భావంతో పదవి గండం తప్పించుకోవడం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఉద్దేశపూర్వకంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. గతంలో బండి సంజయ్ వల్ల నగరానికి ఒక్క పైసా లాభం లేదని కేవలం కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ వల్లనే నగరంలో అభివృద్ధి జరుగుతుందని చెప్పిన మేయర్ సునీల్ రావు నేడు అవినీతి ఆరోపణలనుండి తప్పించుకోవడానికి బిజెపి తీర్థం పుచ్చుకునే ఆలోచనతోనే బిజెపి పార్టీని కేంద్రమంత్రి బండి సంజయ్ ని పొగుడుతున్నారు. మేయర్ సునీల్ రావు అవినీతి చిట్టా సిద్ధమైంది అతి త్వరలోనే నగర ప్రజలందరికీ కరపత్రాల రూపంలో ఇంటింటికి చేరవేయడానికి అవినీతి పత్రాలు సిద్ధం చేస్తున్నాం తీగల వంతెన, స్మార్ట్ సిటీ పనుల్లో కాకుండా భూ కబ్జాలో కూడా నగర మేయర్ సునీల్ రావు హస్తం తప్పకుండా ఉంది, సొంత బి.ఆర్.ఎస్ పార్టీ కార్పొరేటర్లు చేసిన ఆరోపణలే ఇందుకు నిదర్శనం. మొన్న జరిగిన ఎంపీ ఎలక్షన్స్ లో సొంత పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ ను కాదని బండి సంజయ్ కి సపోర్ట్ చేసి రెండు రోజులుగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినారని సాక్షాత్తు కార్పొరేటర్లు గుసగుసలాడుతున్నారు... రాష్ట్ర మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఎక్కడి సమీక్ష సమావేశంలోనైనా సరే పాల్గొనే హక్కు రాజ్యాంగం కల్పించింది, సునీల్ రావు మాటలు రాజ్యాంగాన్ని పరిహాసం చేసే విధంగా ఉన్నాయి, అసలు సునీల్ రావుకు నగరానికి సంబంధమే లేదు బ్రతకడానికి వచ్చి పొన్నం ప్రభాకర్ గారు ఎంపీగా ఉన్నప్పుడు పార్టీ పదవుల కోసం ఆయన ఇంటి చుట్టూ నువ్వు ప్రదర్శనలు చేసిన మాట వాస్తవం కాదా..ఆయన దయతోనే కాంగ్రెస్ పార్టీలో పిసిసి కార్యదర్శి, కార్పొరేటర్ వరకు ఎదిగింది నిజం కాదా అని ప్రశ్నించారు. మేయర్ సునీల్ రావుకు ముందు ముందు చూపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం.. బిడ్డ సునీల్ రావు ఖబర్దార్ ఊసర వెల్లి కన్నా వేగంగా పార్టీలు మార్చే ఘనుడివి నువ్వు. నువ్వు మేయర్ అయిన తర్వాత చేసినటువంటి అభివృద్ధి పై చర్చించడానికి మేమంతా సిద్ధం.. కరీంనగర్ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడే వ్యక్తి పొన్నం ప్రభాకర్, గతంలో ఎంపీగా ఉన్నప్పుడు అనేక నిధులు తీసుకొస్తే ఆ అభివృద్ధి తప్ప ఇప్పటివరకు చేసిన అభివృద్ధి ఏమీ లేదు, పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి నీకు లేదు అతి త్వరలోనే నీ పదవి ఊడుతుంది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు బాణోతు శ్రావణ్ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు సాయిరి దేవన్న, ప్రధాన కార్యదర్శి వరహాల చారి, తదితరులు పాల్గొన్నారు.

# నీట్, నెట్ పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని వారికి పాలించే హక్కు లేదు

- నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించకపోతే కేంద్ర మంత్రులను రాష్ట్రంలో తిరగనివ్వం
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నాదని నీట్, నెట్ పేపర్ లీకేజి లు చేసి పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని ఎన్డీఏ ప్రభుత్వానికి పాలించే హక్కు లేదని, నీట్ పరీక్ష అవకతవకలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించకపోతే వారి ఇంటి ముట్టడి తప్పదని నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించేలా కేంద్రాన్ని ప్రశ్నించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. కరీంనగర్ నగరంలో ఈ నెల 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న పోస్టర్స్ నీ ఈరోజు బద్దం ఎల్లారెడ్డి భవన్ లో విడుదల చేయడం జరిగింది ఈ శిక్షణ తరగతుల్లో ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ విద్యార్థి ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగ విస్మరిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాదని, నీట్, నెట్ పేపర్ లీకేజి చేసి దేశంలో 24లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడరని మొన్న నీట్ పేపర్ లీకేజి ,నేడు నెట్ పేపర్ కూడా లీకేజి జరిగిందని దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్న ఉపయోగం లేదని బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ లీకేజి లు జరిగాయని దీంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిన ప్రధాని మోడీ మాట్లాడకపోవడం సిగ్గు చేటని ఎన్డీఏ నిర్లక్ష్యంగా మూలంగానే పేపర్ లీకేజీ లు అవకతవకలు జరిగాయని ఎన్టీఏ డైరెక్టర్ నీ భర్తరఫ్ చేసి నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని సుప్రీం కోర్టు లో విచారణ చేయాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యను కాషాయీకరణ, ప్రైవేటీకరణ చేస్తూ నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యా వ్యవస్థ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయలు, ఐఐటి, ఐఐఎమ్ లాంటి అనేక అనేక విద్యాసంస్థలు రాష్ట్రానికి కేటాయించకుండా తెలంగాణ విద్యార్థుల పట్ల కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని , ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టలని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని,ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించలని సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచలని,పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను సకాలంలో విడుదల చేయకుండా అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అందువల్ల నేడు విద్యార్థులు బడ్జెట్ కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నాయని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేసి విద్యార్థులకు అండగా ఉండాలని శిక్షణ తరగతులకు రాష్ట్ర నలుమూల నుండి ఎంపిక చేయబడిన విద్యార్థి నాయకులు హాజరవుతారన్నారు. శిక్షణ తరగతుల జయప్రదానికి విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు కృషి చేయాలని మణికంఠ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్,జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్,నగర నాయకులు సాయి,బొల్లి సాయి అజయ్,శ్రవణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**జగిత్యాల ప్రతినిధి : జూన్ 20 ( ప్రజాజ్యోతి )** రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి సందర్శన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం రోజున స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ఐ.సి.యు. , ఆపరేషన్ థియేటర్, మేల్, ఫిమేల్ వార్డులు, సిటీ స్కాన్, స్కానింగ్ రూమ్, ఎక్స్-రే, క్యాన్సర్ రోగుల చికిత్స కేంద్రాన్ని, వయో వృద్ధుల ఫిజియో థెరపీ సేవ కేంద్రంలను కలెక్టర్ పరిశీలించారు. ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ప్రైవేట్ జీవనాధార మందుల దుకాణం ఏర్పాటుపై వైద్యులను అడిగి తెలుసుకుని వెంటనే తోలగించాలని సూచించారు. ఆసుపత్రిలో శానిటేషన్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపటిలోగా చెత్త చెదారాన్ని, పనికిరాని స్క్రాప్ ను తొలగించాలని శానిటేషన్ ఇంచార్జీని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు, ఆర్.ఎం.ఓ. రాజేంద్ర ప్రసాద్, వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

- పంటలకు ధరను పెంచడం హర్షనీయం
- బిజెపి కోనరావుపేట మండల అధ్యక్షుడు గొట్టే రామచంద్రం



**కోనరావుపేట జూన్ 20 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు గొట్టే రామచంద్రం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 14 రకాల పంటలకు ధరను పెంచుతూ తీసుకున్న నిర్ణయం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, ఆంబోజి లక్ష్మీనారాయణ, జినుక వెంకటి,మోతుకు మోహన్, మిర్యాల కార్ బాలాజీ, సురేష్, నాగరాజు, బాలరాజు, మోహన్, జయంత్ రెడ్డి, చింతల పర్శరాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో

# పనిచేసిన అందరికి అభినందనలు: ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

- ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది



**జగిత్యాల ప్రతినిధి : జూన్ 20 ( ప్రజాజ్యోతి ):** జగిత్యాల ఎస్ పి గా విధులు నిర్వహించిన సన్ ప్రీత్ సింగ్ బదిలీ పై సూర్యాపేట జిల్లాకు వెళ్తున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పి కి పోలీస్ అధికారులు వీడ్కోలు పలికారు.జిల్లాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొని పుష్పగుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ... ప్రజా శాంతి కోసం రాజీపడకుండా తనతో పాటు అంకితభావంతో సమిష్టిగా కృషి చేసినందుకు పేరు పేరునా హెూం గార్డ్ ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికకి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, గొడవలు లేకుండా ప్రశాంతవాతావరణం లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా విధులు నిర్వహించిన అందరికీ అభినందనలు తెలిపారు.ప్రజలు సుఖశాంతులతో ఉండేందుకు తన వంతు పూర్తి స్థాయిలో బాధ్యత నిర్వహించానని అన్నారు. గడిచిన 10 నెలల పాటు జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఎస్ పి కి పోలీస్ అధికారులు గజమాలతో సత్కరించి పోలీస్ వాహనంలో ఎక్కించి అందరు పోలీసు అధికారులు వాహనాన్ని తాడుతో లాగుతూ ర్యాలీ గా ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్ , భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, %ణజ=దీ, ాదీ ,జజూ%, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ , రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి, రవి, నరేష్ ,నవీన్,%=×% లు జనీమియ, వేణు, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్20, ప్రజాజ్యోతి: జాతీయ నులిపురుగుల కార్యక్రమం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ , జూనియర్ కళాశాల పాల్వంచలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జితేష్ వి .పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా



లో మాట్లాడుతూ పిల్లలందరూ ఆరోగ్యం, విద్య మీద శ్రద్ధ వహించాలని ప్రతి ఒక్కరూ శుభ్రత ,పరిశుభ్రతను పాటించాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా కె. చంద్రశేఖర్ జెడ్పీ చైర్మన్ ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ చదువుకొని దేశం కొరకు పాటుపడాలని తెలియజేశారు. 200 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో వి. విజేత ,పి. దుర్గా , జె .దుర్గ , ఎన్.క్రాంతి బి. నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖ తరపున ఇంచార్జి డి.ఎం. అండ్ హెచ్ .ఓ .డాక్టర్. ఎల్. భాస్కర్, డిప్యూటీ డి.ఎం. అండ్ .హెచ్ .ఓ .డాక్టర్ సుకృత ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధువరన్ , డాక్టర్ బాలాజీ , సి. హెచ్. ఓ. నాగభూషణం డిప్యూటీ డెమో, ఎం.డి .ఫయాజ్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

## అక్షరం విలువను గుర్తించిన రామోజీరావు చిరస్మరణీయుడు

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

కొత్తగూడెం, జూన్ 20, ప్రజాజ్యోతి అక్షరం విలువను గుర్తించి ఆ అక్షరంతోనే సమాజ గతిని మార్చేందుకు తుదిశ్వాసవరకు కృషిచేసిన రామోజీరావు చిరస్మరణీయుడని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని మార్గదర్శిని చిట్ ఫండ్స్ కార్యాలయంలో



గురువారం ఏర్పాటు చేసిన రామోజీరావు సంతాప సభకు అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడాతూ సామాన్య వ్యక్తిగా జీవితాన్ని ప్రారంభించిన రామోజీ రావు తన కృషి, పట్టుదలతో మహోన్నతమైన వ్యక్తిగా ఎదిగారని, ఎంచుకున్న ప్రతిరంగంలోనూ అత్యున్నత స్థాయికి ఎదగడం ఆయనకే సొంతమన్నారు. సినిమా, పత్రికా, టివి రంగాల్లో రామోజీ రావు సాధించిన విజయాలు ఆయనకు మాత్రమే కాకుండా యావత్ తెలుగు ప్రజలకు గర్వకారణమని, తెలుగువాడి సత్తాను ప్రపంచానికి చాటిన రామోజీరావు లేని లోటు తీరనిది, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరు తమ రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో చిట్ ఫండ్స్ బ్రాంచ్ మేనేజర్ సునీత, సిబ్బంది సత్యనారాయణ, అచ్యుత్ రావు, శ్రీధర్, సత్యనారాయణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం

పెనుబల్లి, జూన్ 20, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని ఎడ్ల బంజర గ్రామంలో సాయి సేవకులు జిల్లెల్ల ప్రసాద్ ఆధ్వర్యంలో సాయి మందిరం నిర్మించనున్నారు. గురువారం ఎడ్ల బంజర గ్రామానికి చెందిన తోట గోపయ్య, భాగ్యమ్మ, వారి కుమారుడు తోట వెంకయ్య ల జ్ఞాపకార్థం వారి కుటుంబ



సభ్యులు తోట వెంకట రామారావు, తోట కిరణ్ లు 1 లక్ష రూపాయలు నగదు ను మందిరం గోపుర నిర్మాణానికి విరాళంగా గ్రామ పెద్దలు ఎడ్ల సుబ్బారావు, వేణు బాబు, గోపిషెట్టి సుబ్బారావు ల సమక్షంలో ఆలయ నిర్వాహకులు జిల్లెల ప్రసాద్, సీత రత్నం, చైతన్య లకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతు ఆధ్యాత్మిక చింతనతో ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సద్గురు సాయి నాధుని జీవితం ఆజన్మాంతం సేవా భావంతోనే గడిచిందని, ఆయన జీవితం ఆదర్శప్రాయం అన్నారు. తోటి వారికి సేవ చేస్తూ, ఆధ్యాత్మిక చింతనతో జీవించడం లో కలిగే అనుభూతి గొప్పదన్నారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోపిశెట్టి వెంకటేశ్వర రావు, జంప శ్రీను, జంప హరీష్, గోపిశెట్టి శివ బాబు, జోగు శ్రీనివాసరావు, దత్త కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ ఛైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి జూన్ 20 ప్రజా జ్యోతి రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డిని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ గురువారం ఉదయం ఉషాహరి కన్వెన్షన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకేను అందించారు. అనంతరం పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు అకాడమీ ఛైర్మన్ సూచించారు. పది రోజుల్లో ఇళ్లస్థలాలను అందచేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.



## ఎన్నికల మేనిఫెస్టో ని తప్పక అమలు చేస్తాము: ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి, జూన్20, ప్రజా జ్యోతి: పేద మహిళల ఆర్థిక చేతులు భాగంగా అందజేసే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను గురువారం సింగరేణి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పంపిణీ చేశారు.

సింగరేణి మండల తహసిల్దార్ సోనబోయిన సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు సింగరేణి మండల వ్యాప్తంగా ఉన్న 33 మంది లబ్ధిదారులకు 32,03,828 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా త్వరలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులందరికీ తులం బంగారం సైతం ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఇకపోతే సింగరేణి మండల వ్యాప్తంగా ఎప్పటినుంచో పెండింగ్లో ఉన్న అటవీ సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానన్నారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి కేంద్రంలో ప్రత్యేక చట్టం ద్వారా అందజేసిన హక్కు పత్రాలను అనుగుణంగా ప్రస్తుతం ఏజెన్సీలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా పోడు సమస్యను పరిష్కరిస్తానన్నారు. గొడవలకు తావు లేకుండా ప్రజల సంయమనం పాటించాలని సమస్యలు పరిష్కరించే బాధ్యత నాదేనని పునరుద్ఘాటించారు. పోలీసు, ఫారెస్ట్ అధికారులు పోడు సాగుదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సామరస్యంగా సమస్యను పరిష్కరించుకుందామని సూచించారు. ప్రతి చిన్న విషయానికి గొడవలు పడకుండా ఉండాలని ఆ భూముల్లోకి వెళితే అనవసరంగా కేసుల పాలవుతారని ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. జర్నలిస్టుల ఇల్లం స్థలాలకు సంబంధించి తక్షణమే నివేదిక తయారుచేసి



అందివ్వాలని తహశీల్దార్ కి ఆదేశాలు జారీ చేస్తూ, త్వరలోనే వారికి ఇండ్ల తో పాటుగా స్థలాలను అందజేస్తామని తెలిపారు. పనిచేసే ఎమ్మెల్యేని అని మాటల ఎమ్మెల్యేను కానని త్వరలోనే పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ పగడాల మంజుల, ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరి నందరాజు, ఎంపీడీవో జి సురేందర్, గిరిధావర్లు సామినేని నరసింహారావు, జార్జ్, కో ఆప్షన్ సభ్యులు ఎండి అనీఫ్, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, భానోత్ హిరాలాల్, కొత్తూరు రామారావు మండల కాంగ్రెస్ నాయకులు, కళ్యాణ్ లక్ష్మీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోండి


### డాక్టర్ నవ్య కాంత్,ఎంఈఓ దామోదర్ ప్రసాద్

### నులిపురుగులను నిర్మూలించి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి: ఎంపీటీసీ కిరణ్ కుమార్

కల్లూరు జూన్ 20(ప్రజా జ్యోతి): జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించడం జరిగింది.కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక వైద్యాధికారి



డాక్టర్ నవ్య కాంత్ ఎంఈఓ దామోదర ప్రసాద్ హెచ్ఎం నివేదిత,ఉపాధ్యాయులు కలసి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు దగ్గరుండి మింగించారు.అదేవిధంగా శాంతినగర్ పాఠశాలల్లో ఎంపీటీసీ కిరణ్ కుమార్ ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులతో కలిసి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం లో పాల్గొని పిల్లలకు మాత్రలు వేశారు.రఘునాథ్ గూడెం గ్రామపంచాయతీలో ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సహకారంతో ఆశ వర్కర్ జానపాటి సావిత్రి, శారదలు పిల్లలందరినీ క్రమ పద్ధతిలో ఉంచి ప్రతి ఒక్కరికి నులిపురుగుల నివారణ మాత్రలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ నవ్య కాంత్,ఎంఈఓ దామోదర ప్రసాద్,ఎంపీటీసీ కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ ప్రభుత్వ ,ప్రైవేట్ విద్యాసంస్థల్లోని 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ టాబ్లెట్లను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందనీ.పిల్లలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాలని కాపాడుకోవాలని తెలియ



చేశారు. పరిశుభ్రత లేకపోవడం వల్ల నులిపురుగులు శరీరంలో ప్రవేశించి అనారోగ్యానికి కారణం అవుతాయని దానివల్ల ఎదుగుదల లోపించి నీరసంగా ఉంటారని,ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు ఈ మాత్రలు పంపిణీ చేస్తుందని, ఈ మాత్రలు వేసుకోవడం వల్ల నులిపురుగులు చనిపోయి పిల్లల మంచి ఎదుగుదలకు ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయని వారన్నారు.ప్రభుత్వం అందించే ఈ మాత్రలను 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా వేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు

### పాల్గొన్న తహశీల్దార్, వైస్ ఎంపీపీ

బోనకల్,జూన్ 20, ప్రజాజ్యోతి: నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1 నుండి.19 సంవత్సరాలలోపు పిల్లలకు



మండల వైద్యాధికారి స్రవంతి ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు వేయు కార్యక్రమాన్ని తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ తో కలసి ప్రారంభించారు.

మండల వ్యాప్తంగా 6976 మంది పిల్లలు ఉండగా 572 మంది కి ఈ రోజు వేశారు,మండల వ్యాప్తంగా 82% పూర్తీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దర్ పున్నం చందర్,వైస్ ఎంపీపీ గూగులోత్ రమేశ్,మండల వైద్యాధికారి స్రవంతి మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులి పురుగు నివారణ మాత్రలు వేసి పురుగులను పూర్తిగా నిర్మూలించడానికి ఆల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రాలను ఆరోగ్య సిబ్బంది వేశారు,ఆల్బెండజోల్ మాత్రలు ఎటువంటి హాని చేయవని ప్రతి ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల కడుపులో పెరిగే నట్టలను పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందన్నారు, ఈ మాత్రాల వల్ల పిల్లల్లో వచ్చే రక్తహీనత,



పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత బరువు తగ్గడం,కడుపునొప్పి ఇలాంటి వాటిని నివారించవచ్చని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు, ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు ప్రతి పిల్లలకు మాత్రలు వేసేలా అటు అధికారులు ఇటు తల్లిదండ్రులు బాధ్యత తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు వేయించాలని సూచించారు,పిల్లలు ఆరుబయట వట్టికాళ్ళతో ఆడుకోవడం, మట్టిలో ఆడి చేతులు కడుక్కోకుండా భోజనం చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోవడం వల్ల నులిపురుగులు తయారవుతాయని అన్నారు,పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆల్బెండజోల్ మాత్రలు మండలంలోని ప్రతి గ్రామంలో 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వేయించాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూపర్వైజర్,ఏఎన్ఎంలు పలువురు ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఇచ్చిన హామీల అమలు కొరకు ఉద్యమాలు

### సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీరాం నాయక్, జిల్లా కార్యదర్శి భుక్యా వీరభద్రం పిలుపు.

### గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు ప్రారంభం.

వైరా, జూన్ 20 ( ప్రజా జ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీల అమలు కొరకు త్వరలో రాష్ట్రస్థాయి ఉద్యమాలను నిర్వహిస్తామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్ నాయక్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా పట్టణంలోని పరుచూరి ఫంక్షన్ హాల్ నందు గురువారం బానోత్ బాలాజీ అధ్యక్షతన గిరిజన సంఘం రాష్ట్రస్థాయి ప్రాంతీయ శిక్షణా తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. సంఘం జెండాను సీనియర్ నాయకులు గుగులోత్ పంతు నాయక్ ఆవిష్కరించారు. అమరజీవి గుగులోతు ధర్మా నాయక్, భూక్యా జగ్యి నాయక్ లకు సంతాపం ప్రకటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ తరగతులకు ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్ నాయక్, ఖమ్మం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్.శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం గతంలో అనుసరించిన గిరిజన వ్యతిరేక విధానాల వల్ల అత్యధిక గిరిజన పార్లమెంటు స్థానాల్లో గిరిజనులు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023ను ఉపసంహరించుకోవాలని, తెలంగాణలో ఏర్పాటుచేసిన గిరిజన యూనివర్సిటీలో 80% రిజర్వేషన్లు గిరిజనుల కేటాయిస్తూ పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని, తెలంగాణలో గిరిజనులకు 6 నుండి 10 శాతానికి పెంచిన రిజర్వేషన్ జీవో 33ను 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలుకు కార్యాచరణ చేపట్టడానికి తక్షణం గిరిజన శాఖ మంత్రిని నియమించాలని, లేకపోతే ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మైదాన ప్రాంతం జిల్లాల్లో ఐటీడీఏలను ఏర్పాటు చేయాలని, ట్రైకార్ సంస్థను మూడు కార్పోరేషన్లుగా విభజిస్తూ తీసుకున్న నిర్ణయం ప్రకారం విధివిధానాలు రూపొందించి గిరిజన నిరుద్యోగులు పెట్టుకున్న దరఖాస్తులన్నింటికి 90 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని, తండాల గ్రామ పంచాయతీలకు రెవెన్యూ హోదా ఇవ్వడం తోపాటు తండాల అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్లపై త్వరలోనే అన్ని గిరిజన సంఘాలతో కలిసి ఐక్య కార్యాచరణ



చేపడతామని తెలిపారు. భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వర్షాకాల సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న పోడు భూముల హక్కు పత్రాలను పంపిణీ చేయడానికి కార్యాచరణ రూపొందించాలని, పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనులపై దాడులు ఆపాలని అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. శిక్షణ తరగతుల సందర్భంగా గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గూగులోత్ ధర్మా నాయక్, భూక్యా జగ్యా నాయకులకు హాజరైన ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బానోత్ బన్సీలాల్, భూక్యా జ్యోతి, భూక్యా కృష్ణ నాయక్, వాంకుడోత్ అమర్ సింగ్, కునుసోత్ షణ్ముఖ్, భానోత్ వెంకన్న, మాళోత్ కిషన్, గుగులోత్ వంతు నాయక్, భూక్య శ్రీనివాస నాయక్, బానోతు మధు, భూక్యా విజయ, ఎస్ అశ్వని, భూక్య కృష్ణ, బానోత్ హరిచంద్, అజ్మీర శోభన్ నాయక్, బానోత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 10 రోజుల్లో ఇళ్లస్థలాల సమస్యకు పరిష్కారం జిల్లా కలెక్టర్

### -కలెక్టర్‌ను కలిసిన టియూడబ్ల్యూజె(ఐజెయు) నేతలు

ఖమ్మం ప్రతినిధి జూన్ 20 ప్రజా జ్యోతి. ఖమ్మం జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం 147 జిఓ ప్రకారం జర్నలిస్టు హౌజింగ్ సొసైటీకి కేటాయించిన భూమిని పది రోజుల్లో సొసైటీకి అప్పగిస్తామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రక్రియ వేగంగా జరుగుతుందని



ఆయన తెలిపారు. గురువారం జర్నలిస్ మ్యూచివల్ ఎయిడెడ్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, టియూడబ్ల్యూజె ఐజెయూ నేతృత్వంలో ప్రతినిధులు కలెక్టర్‌ను కలిశారు. ప్రభుత్వ జిఓ తదనంతరం పరిణామాలను ప్రతినిధులు కలెక్టర్‌కు వివరించారు. అన్ని విషయాలనూ సానుకూలంగా విన్న కలెక్టర్ జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీకి ప్రభుత్వ జిఓ ప్రకారం 23.2 ఎకరాల భూమిని త్వరలోనే అప్పగించనున్నామని అన్నారు. సొసైటీ కోరిక మేరకు ప్రత్యామ్నాయ భూమిని ఇచ్చేందుకు రెవెన్యూ పరంగా సిద్ధం చేశామని ఆయన తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, కె.విరాహత్ అలీ, ఉపాధక్షులు కె.రాం నారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, జిల్లా నాయకులు మాటేటి వేణుగోపాల్, కృష్ణమురారి, నలజాల వెంకట్రావ్, ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, హిందూ శ్రీధర్, మైసా పాపారావు, శ్రీనివాసరావు, శివానంద, మోహిద్దీన్, నామా పురుషోత్తం, తాళ్లూరి మురళీ, జనార్ధనా చారి, కెవి, ఏలూరి వేణు, మేడి రమేష్, కళ్యాణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత తోనే.... పరిపూర్ణ ఆరోగ్యం

### విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి జూన్20 ప్రజా జ్యోతి. ఆర్. సి. పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా స్థానిక బాలుర పాఠశాలలో ఆమె ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయసు ఉన్నవాళ్లు ఈ మాత్రలు వాడాలని దీనివలన నులిపురుగులు చనిపోతాయని, పరిశుభ్రత లేకపోవడం



ఈ నులిపురుగులు శరీరంలోకి వెళతాయని అక్కడే పెద్దవి అవి అనారోగ్యానికి కారణం అవుతాయని, దీనివలన పిల్లలు ఎదుగుదల లోపించి నీరసంగా ఉంటారన్నారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు ఈ మాత్రలను పంపిణీ చేస్తారని ఈ మాత్రల వాడటం వలన నులిపురుగులు చనిపోతాయని విద్యార్థులకు పంపిణీ చేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని రోగాలు కూడా దరిచేరవని పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూరేటి యాకోబు పీ హెచ్ సి వైద్యుడు అవినాష్ సూపర్వైజర్ నరసింహారావు సిహెచ్ఓ ప్రమీలా హెల్త్ అసిస్టెంట్లు దాసర శ్రీను రాజ ఏఎన్ఎంలు ఆశలు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి. సిడిపిఓ,ఎన్. దయామని

కారేపల్లి, జూన్ 20, ప్రజా జ్యోతి: 2024 మరియు 2025 సంవత్సరానికి గాను అంగన్వాడీ కేంద్రాలలో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్. దయామని అన్నారు. విద్యా విధానంలో భాగంగా సవరించిన ప్రీస్కూల్ పాఠ్యాంశాల బోధనపై గురువారం సింగరేణి మండల పరిధిలోని 35 మంది అంగన్వాడి టీచర్లకి అప్పాయి గూడెం రైతు వేదిక నందు మూడు రోజుల పాటు



నిర్వహించు శిక్షణా కార్యక్రమం సిడిపిఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పిల్లల మెదడు అభివృద్ధి ప్రక్రియపై అవగాహన, పూర్వ బాల్య దశ ప్రాముఖ్యత, పిల్లల సమగ్ర అభివృద్ధిలో పూర్వ ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకత, గురించి తరగతి గది నిర్వహణ గురించి అభ్యసన మూలాలు, పిల్లల అభివృద్ధి పరిశీలన ( అసెస్మెంట్), జూన్, జూలై నెలలకు సంబంధించిన సిలబస్ గురించి, ప్రకృతి సందర్శన ప్రాముఖ్యతల గురించి.. ఈ మూడు రోజులు అంగన్వాడీ టీచర్స్ కి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

## నులిపురుగుల మాత్రలను తప్పకుండా వేయించుకోవాలి..

తల్లాడ, జూన్ 20 (ప్రజా జ్యోతి న్యూస్): సమాజంలో ఆరోగ్యవంతమైన పిల్లల కోసం చిన్నారులందరూ నులిపురుగుల మందులను వేయించుకోవాలని అన్నారుగూడెం అంగన్ వాడి టీచర్ కోపెల మీనాకుమారి సూచించారు. గురువారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆమె చిన్నారులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు ఈ మందులను తప్పకుండా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త రవణ , అంగన్వాడీ ఆయా ఇన్నరస , పిల్లల తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



